ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక
45వ వార్షికోత్సవ ప్రత్యేక అనుబంధం
ఏలూరు జిల్లా
సెప్టెంబర్ 2025
8 పేజీలు
Advt.feature 6



ప్రత్యామ్నాయ జర్నలిజానికి ప్రతీక..

ప్రజాశక్తి


తెలుగు నేలపై చైతన్య కిరణం ప్రజాశక్తి. 'ప్రతి అక్షరం - ప్రజల పక్షం'గా సాగుతూ ప్రత్యామ్నాయ ప్రజా జర్నలిజానికి అసలుసిసలైన ప్రతీక.. ప్రజాశక్తి. ఇది అక్షర తూటాలతో అవినీతి, అక్రమాలను చీల్చి చెండాడుతుంది. ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొడుతుంది. ధనస్వామ్యంపై ధ్వజ మెత్తుతుంది. నిస్సహాయుల తరుపున నికరంగా నిలబడుతుంది. సమాజ మార్పునకు విశేష కృషి చేస్తుంది. అందుకే అది ప్రజల పత్రికగాను, కార్మిక, కష్టజీవుల పత్రికగాను గుర్తింపు పొందింది. ఈ పత్రికకు అడుగడుగునా జన సహాయం అందుతూనే ఉంది. ప్రజలే దీనికి అండాదండ. అన్ని రంగాలకు చెందిన వార్తలు ప్రచురిస్తూ ప్రజాశక్తి ప్రజల ఆదరణ పొందుతోంది. వార పత్రిక నుంచి దిన పత్రికగా, ఆ తరువాత టాబ్లాయిడ్, అనంతరం కలర్ పత్రికగా ఆవిర్భవించింది. ప్రత్యేక అంశాలతో ప్రజలను ఆకట్టుకుంటూ దినదినాభివృద్ధి చెందుతోంది. దీనిలో భాగంగానే పత్రిక అంచెలం చెలుగా ఎదుగుతూ నేడు 45వ వార్షికోత్సవం నిర్వహించుకుంటోంది. ఈ నేపథ్యంలో ప్రజాశక్తి ప్రస్థానాన్ని గుర్తు చేసుకుందాం.

1980 సంవత్సరపు ఆఖరి రోజులు. అఖిలపక్ష రైతు ఉద్యమం రాష్ట్ర రాజకీయాలను ఉర్రూతలూపింది. మూడు నెలలపాటు రకరకాల పిలుపులతో రాష్ట్రం వేడెక్కింది. వారపత్రికగా నడుస్తున్న ప్రజాశక్తి ఉద్యమావసరాలకు సరిపోవడం లేదనే ఆవేదన పెరుగుతోంది. మరో వైపున పత్రికల విస్తరణ ఊపందుకుంది. అలాంటి తరుణంలో సిపిఎం పశ్చిమ బెంగాల్ కమిటీ నుంచి అనుకోని ప్రతిపాదన వచ్చింది. అరవయ్యవ దశకంలో ఆంధ్రప్రదేశ్ కమిటీ తన దినపత్రిక అచ్చుయంత్రాన్ని బెంగాల్ కమిటీకి విక్రయించింది. దానిపైనే అప్పటి వరకూ బెంగాల్‌వారు గణశక్తిని సాయంకాలపు పత్రికగా ప్రచురిస్తున్నారు. ఇప్పుడు తాము కొత్త మిషన్ కొంటున్నామని, పాత మిషన్ కావాలంటే అప్పటి ధరకే అందజేస్తామన్నది వారి ప్రతిపాదన. దీనిపై సీనియర్ నాయకులు వెనువెంటనే చర్చించి ఆమోదించారు. ప్రజాశక్తి వారపత్రికను దినపత్రికగా వెలువరించాలని నిర్ణయించారు. రాష్ట్ర కమిటీ ఆ మేరకు ప్రకటన చేసింది. ఆ ప్రకారం 1981 ఆగస్టులో వారపత్రిక ప్రచురణ ఆగింది. 'వారపత్రికగా సెలవు–దినపత్రికగా మీ సేవకు సిద్ధం' అంటూ నాటి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, ప్రజాశక్తి దినపత్రిక ప్రథమ సంపాదకులు మోటూరు హనుమంతరావు వీడ్కోలు సంపాదకీయం రాశారు. దినపత్రిక సన్నాహాలు మొదలయ్యాయి.

నిజానికి ప్రజాశక్తికి 80 ఏళ్ల చరిత్ర ఉంది. నలభయ్యవ దశకంలో అది ప్రజల పత్రికగా, శ్రమజీవుల వాణిగా పేరొందింది. భాషా సంస్కృతి తదితర అంశాల్లో కూడా ప్రజాప్రయోజనాలకు పట్టం కట్టింది. ఇది సహించలేని వాళ్లు 'పెద్ద బాలశిక్ష ఫెయిల్ – ప్రజాశక్తి పాస్' అంటూ అక్కసు వెలిబుచ్చేవారు. చదువురాని వాళ్లను కూడా చైతన్యపరిచేలా పదునైన భాషలో పత్రిక రావడమే వారి ఆగ్రహానికి కారణం. ప్రభుత్వ నిర్బంధానికి గురైన తర్వాత మళ్లీ సాధారణ పరిస్థితులు ఏర్పడి పత్రికను పునరుద్ధరించినా ఆ పేరుతోగాక విశాలాంధ్ర పేరుతో వచ్చింది. మళ్లీ రాజకీయావసరాలరీత్యా 1968 నుంచి దాదాపు పదమూడేళ్ల పాటు ప్రజాశక్తి వారపత్రికగా నడిచింది. వారపత్రిక తేవడానికి అవసరమైనంత మేరకు

..2లో















ప్రత్యామ్నాయ జర్నలిజానికి ప్రతీక ప్రజాశక్తి

(మొదటి పేజీ నుంచి)

కంపోజింగ్, ప్రెస్ ఉన్నాయి. దినపత్రిక ప్రచురించడానికి చాలా సిబ్బంది కావాలి. యంత్రాంగమూ పెరగాలి. దీంతో మూడు నెలల ముందు సన్నాహాలు మొదలయ్యాయి. పుచ్చలపల్లి సుందరయ్య ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మోటూరు హనుమంతరావు పత్రికా నిర్వహణ సంబంధమైన ఏర్పాట్లు చూశారు.

ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీలవాదులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నాయకుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఇఎంఎస్.నంబూద్రిపాద్ పత్రిక తొలి ప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్య.. కమ్యూనిస్టులు పత్రికను ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. అప్పటివరకూ విశాలాంధ్ర మాత్రమే వామపక్ష దినపత్రికగా వెలువడుతుండేది. కమ్యూనిస్టు పత్రికలంటే అదే నమూనాలో ఊహించేవారు. సాధారణ వార్త ఎంత ముఖ్యమైనదైనా అంతకంటే పార్టీ సంబంధమైన వార్తకే ప్రథమ ప్రాధాన్యతనివ్వడం, ఉద్యమ సంబంధమైన నాయకుల ప్రకటనలు మొదటి పేజీలో ఇవ్వడం ఇందులో ప్రధానాంశం. అయితే ప్రజాశక్తిని కేవలం వ్యూస్ పేపరుగా కాక న్యూస్ పేపర్‌గా తీసుకురావాలని నాయకత్వం భావించింది. అంటే కేవలం పార్టీ సంబంధిత వార్తలు మాత్రమే కాకుండా అన్ని రకాలైనవి ఇవ్వాలని నిర్ణయమైంది. ఇదో కొత్త ఒరవడి. అయితే దాన్ని సంపూర్ణం గావించడానికి చాలా కాలం పట్టింది. ప్రజాశక్తి దినపత్రిక పున:ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే కారల్ మార్క్స్ జయంతి ఉత్సవాలు వచ్చాయి. ఆ పైన సిపిఎం జాతీయ మహాసభలు విజయవాడలో అపూర్వంగా జరిగాయి. ఇవన్నీ కూడా పాఠకులకు ఆసక్తికరమైన సందర్భాలు కావడంతో పత్రిక చురుగ్గా నడిచింది. ఆదివారం అనుబంధం విభిన్నంగా ఉందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు.

కొత్త యంత్రం.. నూతన భవనం

అప్పటికే తెలుగు దినపత్రికల్లో కొత్త పోకడలు ఊపందుకున్నాయి. ఆంధ్రప్రభ స్థానంలో ఈనాడు అగ్రశ్రేణి దినపత్రికగా అవతరించింది. జర్నలిజంలో కొత్త ధోరణులు తీసుకొస్తున్నది. పార్టీ సంబంధమైన వార్తలను కూడా ప్రజాశక్తిని మరపించేలా ఇవ్వాలన్నది దాని వ్యూహం. ఆ విధంగా 1982లో మహాసభ సందర్భంగా నాయకుల ఇంటర్వ్యూలు వగైరాలు ఎంతో విస్తృతంగా ఇచ్చింది. వనరులు, నిపుణులు ఎక్కువ. ఇలాంటి తరుణంలో ప్రజాశక్తి పాఠకుల్లో కూడా మరింత కొత్తదనం కావాలనే ఆకాంక్ష పెరిగింది. ఈలోగా ఎన్‌టిఆర్ రంగప్రవేశం, విజయం ఇవన్నీ రాజకీయాలను, మీడియాను అమితంగా ప్రభావితం చేశాయి. ఈ నేపథ్యంలో బెంగాల్ నుంచి తెచ్చుకున్న పాతమిషన్‌పై పత్రికను ప్రచురించడం ఆచరణ సాధ్యం కాని విషయంగా మారింది. అందుకే ఆఫ్‌సెట్ యంత్రాన్ని తెప్పించాలని నిర్ణయమైంది. అప్పటివరకూ మార్క్సిస్టు కార్యాలయంలో ఒక భాగంగా తీసుకుని నడుస్తున్న ప్రజాశక్తికి నూతన భవనం కూడా అవసరమని భావించారు. అలాంటి సమయంలో ఉద్యమ శ్రేయోభిలాషి కాట్రగడ్డ శ్రీనివాసరావు.. నవరంగ్ టాకీస్ పక్కన ఉన్న విలువైన స్థలాన్ని ప్రజాశక్తికి ఇచ్చేందుకు ముందుకొచ్చారు. 1983 మే 1న, ఆ రోజు మేడే మాత్రమే కాక సుందరయ్య జన్మదినం కూడా. ఆయనకు మహాభిమాని, సన్నిహితుడు అయిన శ్రీనివాసరావు ఆ రోజునే భవనాన్ని అంకితం చేయాలని నిర్ణయించారు. సీనియర్ నాయకులైన బిటి.రణదివే వచ్చి భవన ప్రారంభోత్సవంతో పాటు ప్రధానోపన్యాసం చేశారు. ఆఫ్‌సెట్‌లో అందంగా ముద్రించిన పత్రికను చూసి పాఠకులు ఎంతగానో మెచ్చుకున్నారు. అప్పటినుంచి సాంకేతికంగానూ పత్రికలో నూతన ప్రయోగాలు మొదలయ్యాయి. మిగిలిన వారికున్న హంగులు లేకున్నా పత్రికలోని యువ మిత్రులు ప్రయోగశీలతతో దాన్ని విభిన్నంగా తేవడానికి ఎప్పటికప్పుడు ప్రయత్నించారు. ఇతర ప్రముఖ పత్రికలవారు కూడా హర్షిస్తూ వచ్చారు. పార్టీ పత్రికే అయినా ప్రజాశక్తి భిన్నంగా ఉంటుందనే వాదన బలపడింది.

ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఊపిరి

ఇంతలో నాదెండ్ల భాస్కరరావు వెన్నుపోటుతో ఎన్‌టిఆర్ ప్రభుత్వం కూలిపోయింది. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఉద్యమం మొదలైంది. ప్రజాశక్తి ఆ ఘట్టంలో ఒక ముఖ్య భాగస్వామి అయింది. ప్రజాస్వామ్య ఉద్యమం విజయవాడ నుంచి ప్రారంభమైన రోజునే ప్రత్యేక సంచిక విడుదల చేయడంతో ప్రతివారి చేతిలోనూ అదే కనిపించింది. అప్పటి నుంచి నెలరోజుల పాటు మోటూరు హనుమంతరావు.. ప్రతిరోజూ ఇదే విషయమై సంపాదకీయాలు రాశారు. దానికితోడు కదం తొక్కించే శీర్షికలు, నాదెండ్ల మంత్రివర్గాన్ని విస్తరించినప్పుడు 'కీలుబొమ్మ మంత్రివర్గంలో తోలుబొమ్మలు" అని పెట్టిన హెడ్డింగ్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆ నెల రోజులూ ప్రజాశక్తి.. ప్రజాస్వామ్య ఉద్యమాభిమానుల ఆదరణకు పాత్రమైంది. ఎన్‌టిఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిగా ప్రతిష్టించిన తరుణంలో అన్నిటికన్నా ముందు ప్రజాశక్తి మార్కెట్లో విడుదలై సంచలనం సృష్టించింది. అలాగే ముఖ్యమైన పరీక్షా ఫలితాలు వంటివి కూడా పోటీ పడి విడుదల చేయడానికి కృషి జరగడంతో పత్రికను సీరియస్‌గా తీసుకోవడం పెరిగింది. వివిధ ప్రాంతాల్లో ఉత్సాహవంతులైన కార్యకర్తలు విలేకరులుగా వార్తలు పంపించడంతో కవరేజ్ కూడా మెరుగైంది. ఆ రోజులలో సత్తెనపల్లి సమీపంలోని కోళ్లూరు దగ్గర ఒక పెద్ద పడవ ప్రమాదం జరిగిన వార్తను ప్రజాశక్తి ఒక్కటే ఇవ్వడం పత్రికా రంగంలో సంచలనమైంది.


ప్రత్యేకతలు - ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి. ఇవన్నీ పత్రికస్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్ద ఫొటో హిందూ తర్వాత అత్యుత్తమంగా ఉన్నట్టు ప్రశంసించారు. ఇవన్నీ ఉన్నా న్యూస్‌ప్రింట్ వ్యయం, జీతభత్యాలు వగైరాలు పెరగడంతో పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్‌టైజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని తట్టుకోవడమే కష్టంగా ఉన్న తరుణంలో ఉన్న పేజీలను తగ్గించడం, పత్రికల్లో వచ్చే ప్రధాన విషయాలేవీ దెబ్బతినకుండా ఉండటం వంటి అంశాలపై ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి. పేజీల తగ్గింపు పత్రిక సర్క్యులేషన్‌ను తీవ్ర ప్రభావితం చేయకపోవడం ఆశ్చర్యకరమైన వాస్తవం. ఒక ప్రధాన దినపత్రిక నాలుగు పేజీలతో వెలువడి నిలదొక్కుకున్న ఉదాహరణ ఆధునిక తెలుగు జర్నలిజంలో మరి కనిపించదు. అయితే అది కోరుకున్న పరిస్థితి ఏమీ కాదు. వీలు చిక్కగానే ప్రజాశక్తి తిరిగి ఆరు పేజీలకు పెరిగింది. ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యాను ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. ..6లో











అత్యుత్తమ బోధన స్పామ్ ఐటిఐ ప్రత్యేకత


ఇన్‌స్ట్రక్టర్ నుంచి ప్రిన్సిపల్, కరస్పాండెంట్ స్థాయికి ఎదిగిన సత్యనారాయణ



ఐటిఐ కళాశాల

ప్రజాశక్తి - ముదినేపల్లి

గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం ముదినేపల్లిలో ఏర్పాటు చేసిన స్పామ్ ఐటిఐ అటు కృష్ణ జిల్లా, ఇటు ఏలూరు జిల్లాలో అత్యుత్తమ బోధన అందిస్తున్న ఐటిఐగా గుర్తింపు పొందింది. స్పామ్ ఐటిఐ కూనపరెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో 1998 నుంచి నేటి వరకు నిర్విరామంగా సాగుతోంది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఐటిఐ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఐటిఐ పరిస్థితిని తెలుసుకున్న తర్వాతే కోర్సుల్లో చేరడం ఈ ఐటిఐ విశేషం.


ప్రిన్సిపల్
కె.సత్యనారాయణ

ఈ ఐటిఐలో శిక్షణ పొందిన విద్యార్థులు నేడు వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ రంగ సంస్థల్లో అత్యున్నత హోదాల్లో స్థిరపడ్డారు. ప్రస్తుతం పాలిటెక్నిక్, వృత్తి విద్యా కోర్సులు అందుబాటులోకి వచ్చినా ఐటిఐకి ఏ మాత్రం డిమాండ్ తగ్గలేదు. గత దశాబ్దం కాలంగా ఐటిఐలో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. ఐటిఐ పూర్తయిన తర్వాత నేరుగా పాలిటెక్నిక్, డిప్లమో రెండో సంవత్సరంలో చేరే అవకాశం ఉంది. ఐటిఐ పాసైతే వివిధ సంస్థల్లో, పరిశ్రమల్లో ఉద్యోగాలు పొందే వీలుంది. ఈ కారణంగా ఐటిఐ చదివేందుకు యువత ఆసక్తి చూపుతున్నారు.

ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రస్తుతం ఏలూరు జిల్లాలోనే డిజిఇఅండ్‌టి సెంట్రల్ గవర్నమెంట్‌చే ఉత్తమ గ్రేడింగ్ పొందిన సంస్థగా స్పామ్ ఐటిఐని తీర్చిదిద్దారు. అత్యుత్తమ ప్రమాణాలతో డిజిటల్ వర్క్‌షాపులు ఆధునిక సాంకేతిక పరికరాలతో శిక్షణ ఇస్తున్నారు.

పెరిగిన డిమాండ్..

మూడు, నాలుగు దశాబ్దాల క్రితం ఐటిఐ సీటు దక్కించుకోవడమే చాలాకష్టంగా ఉండేది. గతంలో పదో తరగతిలో ఉత్తమ మార్కులు వచ్చిన విద్యార్థులు సైతం ఐటిఐ కోర్సులో చేరేవారు. సుదూర ప్రాంతాలకు కూడా వెళ్లి ఐటిఐ కోర్సులో సీట్ల కోసం ప్రయత్నించేవారు. అప్పట్లో అలాంటి పరిస్థితి ఉండేది.

దశాబ్దం క్రితం ఐటిఐ కోర్సులకు బొత్తిగా డిమాండ్ లేకుండా పోయింది. ఇప్పుడు మళ్లీ క్రమేణా ఐటిఐ కోర్సులు పూర్వవైభవం దిశగా అడుగులు వేస్తోంది. పదో తరగతి ఉత్తీర్ణులైన తర్వాత ఐటిఐ కోర్సు పూర్తిచేస్తే ప్రభుత్వ, ప్రయివేట్ రంగాల్లో ఉద్యోగం గ్యారెంటీ కావడంతో యువత ఇటువైపుగా ముందుకు సాగుతున్నారు. దీంతో ఐటిఐ కోర్సులకు తిరిగి గిరాకీ ఏర్పడింది. ఐటిఐ (ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్) కోర్సులకు భలే క్రేజ్ లభిస్తుంది. ట్రేడ్ పూర్తి చేసిన వెంటనే వివిధ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు వెతుక్కుంటూ వస్తుండటంతో యువత ఈ కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం సాంకేతిక సమాజంలో ప్రతి విద్యార్థికీ పరిజ్ఞానం కలిగి ఉండాలి. ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రస్తుతం ఏలూరు జిల్లాలోనే డిజిఇ అండ్‌టి సెంట్రల్ గవర్నమెంట్‌చే ఉత్తమ గ్రేడింగ్ పొందిన సంస్థగా ఎస్‌పిఎఎం ఐటిఐని తీర్చిదిద్దారు.

ఐటిఐ రూటు.. ఉపాధికి చోటు..

ఇప్పుడు ఐటిఐ రూటు.. ఉపాధికి చోటుగా మారింది. ఐటిఐ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఆయా రంగాల్లో స్థిరపడే అవకాశాలు వెల్లువలా వస్తున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే పారిశ్రామిక శిక్షణ సంస్థలు నైపుణ్యాభివృద్ధికి కేంద్రాలుగా మారుతున్నాయి. విద్యార్థులను పారిశ్రామిక శిక్షణలో ఆరితేరేలా తీర్చిదిద్దుతున్నారు. చిన్నతనంలోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో స్థిరపడేలా చేస్తున్నారు. దీంతో ఇటీవల కాలంలో ప్రతిఒక్కరూ ఐటిఐ వైపు దృష్టి పెట్టారు. దీంతో కోర్సులకు డిమాండ్ పెరిగింది. ట్రేడ్ పూర్తి చేసిన వెంటనే వివిధ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు వెతుక్కుంటూ వస్తుండటంతో యువత ఈ కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. అత్యుత్తమ ప్రమాణాలతో డిజిటల్ వర్క్‌షాపులు, ఆధునిక సాంకేతిక పరికరాలతో శిక్షణ ఇస్తున్నారు. పదో తరగతి మార్కుల ఆధారంగా అడ్మిషన్లకు అవకాశం ఉండడంతో ఇటువైపు మొగ్గు చూపుతున్నారు.

డిజిటల్ ఐటిఐ..

ప్రస్తుతం సమాజంలో ఆధునిక టెక్నాలజీ పరిజ్ఞానం ప్రతి విద్యార్థీ కలిగి ఉండేలా ముదినేపల్లిలో స్పామ్ ఐటిఐ కళాశాలను ప్రిన్సిపల్ కూనపరెడ్డి సత్యనారాయణ గత ఎనిమిదేళ్ల నుంచి డిజిటల్ ఐటిఐగా నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నారు. కృష్ణా, ఏలూరు, గోదావరి జిల్లాల్లోని ప్రయివేట్ ఐటిఐల్లో దాదాపు 20 సంవత్సరాల అనుభవం కలిగిన అధ్యాపకులకు రాష్ట్రంలో అత్యధిక జీతాలు ఇస్తున్న ప్రయివేట్ ఐటిఐల్లో ఈ స్పామ్ ఐటిఐ ఒక్కటి. కూటమి ప్రభుత్వం ఫీజు రీయంబర్స్‌మెంట్ తల్లిదండ్రుల ఖాతాల్లో కాకుండా నేరుగా ఐటిఐ యాజమాన్యం ఖాతాలోకి వేస్తుంది. దేశంలో ఉన్న స్కిల్ ఇండియా ద్వారా నడుపుతున్న ఐటిఐలో స్పామ్ ఐటిఐకు అత్యుత్తమ నైపుణ్యత ఉందని సత్యనారాయణ తెలిపారు. స్పామ్ ఐటిఐలో ప్రవేశాలు పొందే విద్యార్థులు తమ తల్లిదండ్రులను వెంట తీసుకొచ్చి ఎక్విప్‌మెంట్ ఉన్నదీ లేనిదీ పరిశీలించి వివరాలు తెలుసుకున్న తర్వాతే తమ ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకుంటున్నారని తెలిపారు. జిల్లాలో నాలుగు ప్రభుత్వ, 16 ప్రయివేట్ ఐటిఐలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి. ఐటిఐలో చేరే విద్యార్థులకు ఆయా శిక్షణా సంస్థలు వివిధ ట్రేడులు అందుబాటులో ఉన్నాయి. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డీజిల్ మెకానిక్ కోర్సులను ఆయా ఐటిఐల ద్వారా విద్యార్థులకు అందిస్తున్నారు. ఎనిమిది యూనిట్లు ఉన్నాయి. ఒక్కో యూనిట్‌కు 20 మంది విద్యార్థులు, మొత్తం 160 మంది విద్యార్థులకు ఐటిఐలోకి ప్రవేశం ఉంది. ఒక్కో ట్రేడు రెండేళ్లు, మరికొన్ని సంవత్సరంలోపు పూర్తి చేసే అవకాశం ఉంది. ఎస్‌పిఎఎం ఐటిఐ 26 ఏళ్లుగా నడిపిస్తున్నారు. ఏలూరు జిల్లాలో డిజిటల్ వర్క్ షాపులు ఉన్న మొట్టమొదటి ఐటిఐగా స్పామ్ ఐటిఐ ఉంది. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం కలిగిన ఉద్యోగులను అందిస్తున్నారు. విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకుంటున్నారు.

వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ రంగ సంస్థల్లో..

శిక్షణ తర్వాత స్కిల్స్ ఉన్నవారికి ప్రభుత్వ, ప్రయివేట్ రంగ సంస్థలు బిహెచ్ఎల్, ఇస్రో, అశోక్ లేలాండ్ సంస్థల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ వస్తున్నాయి. ఐటిఐ తర్వాత ఉన్నత విద్య కూడా చదవొచ్చు. ప్రతి విద్యార్థికీ కంప్యూటర్ పరిజ్ఞానం కల్పించాలనే ఉద్దేశంతో సరికొత్త కంప్యూటర్లతో శిక్షణ ఇస్తున్న ఐటిఐల్లో ఎస్‌పిఎఎం ఐటిఐ ప్రథమ స్థానంలో ఉంది.

నైపుణ్యం కలిగిన అధ్యాపకులతో బోధన..

కూనపరెడ్డి సత్యనారాయణ, ఎస్‌పిఎఎం ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్, ముదినేపల్లి

నాది కృష్ణా జిల్లా పెడన మండలం చెన్నూరు గ్రామం. వ్యవసాయ కుటుంబంలో జన్మించాను. కాకినాడ ప్రభుత్వ ఐటిఐలో ఐటిఐ పూర్తి చేసి పార్ట్‌టైమ్ డిప్లమో చేశాను. ఉయ్యూరు విక్రమ్ ఐటిఐలో 14 ఏళ్ల పాటు ఇన్‌స్ట్రక్టర్‌గా పని చేశా. ఆ తర్వాత ముదినేపల్లిలో మూతపడిన ఎస్‌పిఎఎం ఐటిఐ కళాశాలను అప్పటి గ్రామ పెద్దల సహకారంతో పున:ప్రారంభం చేసి ఐటిఐ కళాశాలను అదే పేరుతో కొనసాగిస్తున్నా. గత 40 ఏళ్లుగా ఎంతోమంది ఐటిఐ విద్యార్థులను తీర్చిదిద్దాను. డీజిల్ మెకానిక్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ ట్రేడుల్లో అత్యాధునిక నైపుణ్యం కలిగిన అధ్యాపకులతో మెరుగైన శిక్షణ ఇస్తున్నాం. పదో తరగతి ఉత్తీర్ణులైన వెంటనే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఒసి పేద మధ్యతరగతి విద్యార్థులు ఏవిధమైన అధిక ఫీజులు లేకుండా కేవలం ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు ప్రకారం ప్రభుత్వ ఫీజు రీయంబర్స్‌మెంట్ ద్వారా ఉచిత శిక్షణ పొందవచ్చు. రాయితీతో కూడిన బస్సు పాస్, ట్రైన్ పాస్ ఉన్నాయి. దూరపు విద్యార్థులకు ప్రభుత్వ హాస్టల్‌లో ఉచిత భోజనం, వసతి కల్పిస్తున్నాం. ఈ సదవకాశాన్ని కృష్ణా, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.


శిక్షణ పొందుతున్న విద్యార్థులు







ప్రజాశక్తి స్వాగత గీతిక

"ప్రజాశక్తి" దినపత్రిక	వస్తున్నది వస్తున్నది
నిజ కమ్యూనిజ వేదిక	వాస్తవాన్ని తెస్తున్నది
శ్రామిక జన శ్రేయస్కర	ప్రఖ్యాపన మార్క్సీయము
సామ్య సంఘ సంస్థాపక	వ్యాఖ్యానము చేస్తున్నది
ధన స్వామ్య వర్గమ్ములు	నడుం కట్టి తుడుంకొట్టి
నినదించే దిన వార్తల	నవ మార్గం వేస్తున్నది
సరిదిద్దుచు జనావళికి	సుత్తిపట్టి కొడవలెత్తి
సత్యముచాటే గొంతుక	శభరావం చేస్తున్నది
గణతంత్రము పేరు చెప్పి	జనుల వలన జనుల కొరకు
గద్దెలెక్కి గద్దించే	జనరాజ్యం విత్తుకుంది
అధినాధుల అవినీతిని	జయపతాక మెత్తుకుంది
హడలగొట్టు అక్లేసిక	
చెదరగొట్టు ఝుఝూభ్రిక	

-ఆరుద్ర









ఆంగ్లాంధ్ర బోధనలో టీచర్ నరసయ్య కృషి

యూ కెన్ స్పీక్ ఇన్ ఇంగ్లీషు పుస్తకం రచన
24 పదాలు, 48 వాక్యాలతో సులభంగా నేర్చుకునే అవకాశం


నరసయ్య


నరసయ్యకు ప్రశంసాపత్రం అందిస్తున్న అప్పటి మంత్రి దేవినేని ఉమ

ప్రజాశక్తి - ముదినేపల్లి

ఆంగ్లం అంటే ఆమడదూరం పారిపోయే రోజులివి. ప్రతి వ్యక్తికీ మాతృభాష కళ్ల వంటిదైతే.. పరాయి భాష కళ్లజోడు వంటిదని, నేటి సమాజంలో కళ్లు, కళ్లజోడు రెండు అవసరమే అని అంటున్నారు పలువురు ప్రముఖులు. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ఎవరైనా ఏ రంగంలో ఉన్నవారైనా ఈ రోజుల్లో ఆంగ్లం మాట్లాడాల్సిందే. ఎన్ని డిగ్రీలు ఉన్నా ఆంగ్లంలో సరైన పట్టు సాధించకపోతే ఉన్నత స్థానాలకు వెళ్లడం కొంచెం కష్టమే. గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య అధికంగా ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు పట్టు లేక ఎన్నో ఇబ్బందులు పడుతూ ప్రత్యేకంగా స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులకు కూడా వెళ్తూ ఆ భాషపై పట్టు పెంచుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి వారి సంఖ్య పల్లెలతో పాటు పట్టణాలు, నగరాల్లో కూడా పెరిగింది. అలాంటి వారందరికీ ఉపయుక్తంగా ఉండేలా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డివి.నరసయ్య ప్రత్యేకంగా పుస్తకాన్ని రచించారు. కేవలం 24 పదాలు.. 48 వాక్యాలతో సులభంగా ఆంగ్లం ఎలా నేర్చుకోవచ్చో దీని ద్వారా ఆయన తెలియజేశారు. ఆయన ఎదుర్కొన్న కష్ట నష్టాలు.. వాటిని అధిగమించిన తీరు తెలుసుకుందాం.

నరసయ్య ప్రస్తుతం ముదినేపల్లి మండలం కొత్త మాలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పని చేస్తున్నారు.

ఆ కుటుంబంలో ఒక్కరే అక్షరాలు దిద్దింది..

కృష్ణా జిల్లా పెనుగంచిప్రోలు మండలం నవాబుపేటకు చెందిన నరసయ్య ఎయిడెడ్ పాఠశాలలో చదివారు. ఇంట్లో విద్యుత్ సౌకర్యం లేక వీధి దీపాల కింద చదువుకున్నారు. ఒకపక్క జీవనం కోసం.. చదువు కోసం అందరితోపాటు కూలి పనులు చేసుకుంటూ తన చదువును కొనసాగించారు. ఎనిమిదో తరగతి నుంచి మచిలీపట్నం గురుకుల పాఠశాలలో చదివారు. నందిగామలో ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి పశ్చిమగోదావరి జిల్లా దూబచర్లలో డిఇడి పూర్తి చేశారు. ఇన్ సర్వీస్ బిఇడి (ఇంగ్లీష్) పూర్తి చేశారు. తండ్రి కోటయ్య, తల్లి కాంతమ్మకు ఎనిమిది మంది సంతానం. ఇందులో ఏడో సంతానం నరసయ్య. ఆయన కుటుంబంలో అందరూ నిరక్షరాస్యులే. నరసయ్య మాత్రమే ప్రభుత్వ ఉద్యోగం సంపాదించారు. డిఇడి పూర్తయిన తరువాత ఉద్యోగం వేటలో భాగంగా పలు చోట్ల ప్రయివేట్ విద్యాసంస్థల్లో పని చేశారు. ఆ సమయంలో ఆంగ్లం అవసరమైంది. ఎవరైతే కష్టం అన్నారో అదే భాషను ఇష్టంగా చదివి ఉన్నతస్థానానికి చేరారు నరసయ్య. వచ్చీరాని భాషతో విద్యార్థులు పడుతున్న అవస్థలపై అధ్యాపకుడి స్థానంలో ఆలోచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అనర్గళంగా ఇంగ్లీష్‌లో మాట్లాడాలని నరసయ్య కృషి చేస్తున్నారు.




నరసయ్యకు సత్కారం

24 పదాలతో ఆంగ్ల భాష..

ప్రపంచంలోని 190కు పైగా దేశాల్లో ఇంగ్లీషులోనే పరిపాలనా వ్యవహారాలు నడుపుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులకు దీటుగా ఆంగ్లంలో మాట్లాడాలనే ధ్యేయంతో నరసయ్య 'యూ కెన్ స్పీక్ ఇన్ ఇంగ్లీషు' అనే పుస్తకాన్ని రూపొందించారు. ఇందులో 24 పదాలు, 48 వాక్యాలతో ఆంగ్ల భాష సులభంగా ఎలా నేర్చుకోవచ్చునే దానిపై పుస్తకం రూపొందించారు. కేవలం 24 చిన్న చిన్న పదాలు.. 48 వాక్యాలను ఉపయోగించి ఆంగ్లం ఎలా నేర్చుకోవచ్చునేది సవివరంగా తెలియజేశారు. విద్యార్థులకే కాకుండా ఉపాధ్యాయులకు ఈ ఆంగ్ల పుస్తకం ఎంతగానో దోహదపడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. కైకలూరులో కొన్ని సంవత్సరాలుగా ఆయన ఉచితంగా విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషు శిక్షణ నిర్వహించేవారు.

చిన్న పదాలతో చిట్కాలు..

కేవలం 24 పదాలు, 48 ఏక వాక్యాలను ఉపయోగించి నరసయ్య 'యూకె స్పీక్ ఇన్ ఇంగ్లీష్' అనే పుస్తకాన్ని రూపొందించారు. ఇందులో డూ, డజ్, డిడ్, హ్యావ్, హేజ్, యామ్, ఈజ్, ఆర్ వజ్, వర్, విల్, వుడ్, షల్, షుడ్, కెన్, కుడ్, మే, మైట్, డేర్, నీడ్, మస్ట్, యూజ్డ్ టు వంటి పదాలతో పాటు 48 పాజిటివ్, నెగిటివ్ సెంటెన్స్, పాజిటివ్, నెగిటివ్ ప్రశ్నలను సులభంగా తయారు చేశారు. ఈ పుస్తకం మలి ప్రచురణ సైతం జరిగింది.



నరసయ్య రచించిన స్పోకెన్ ఇంగ్లీష్ బుక్

సాహితీవేత్తగా..

చిన్ననాటి పేదరికం, ఇప్పటి గ్రామీణ పరిస్థితులు నరసయ్య మదిలోని కవిని తట్టిలేపాయి. సాహిత్య రంగంలో ఎన్నో కవితలు, కథలు రాశారు. కవితా సమ్మేళనాల్లో ప్రతిభ చాటారు. పలు కవితా సంపుటిల్లో ఆయన ప్రతిభకు చోటుదక్కింది. నందిగామలో నంది కళావాహిని నిర్వహించిన కవితా పోటీల్లో ఉగాది పురస్కారం అందుకున్నారు. కైకలూరు సాహితీ మిత్రులు ఏర్పాటుచేసిన పలు ఉగాది కార్యక్రమాల్లో తన కవితలను వినిపించారు. ఇప్పటివరకు తాను రచించిన కవితలు, కథలను పుస్తక రూపంలో తీసుకురావాలని భావిస్తున్నారు.

వినూత్న ఆవిష్కరణలు

'యూ కెన్ స్పీక్ ఇన్ ఇంగ్లీషు' పుస్తకం. స్టేట్ రిసోర్స్‌పర్సన్‌గా అనేక మాడ్యూల్ ప్రిపరేషన్ వర్క్‌షాపుల్లో పాల్గొన్నారు. ఎస్‌ఆర్‌పిగా, డిఆర్‌పిగా, ఎంఆర్‌పిగా, కెఆర్‌పిగా ఎంతోమంది ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఆంగ్ల బోధనలో మెళకువలు నేర్పారు. మోడల్ ప్రైమరీ స్కూల్లో పని చేస్తున్న ఇంగ్లీష్ బోధించే టీచర్లకు శిక్షణ ఇవ్వడానికి ఎపి తరఫున ఎస్‌ఆర్‌పిగా, ఆర్‌ఐ ఇఎస్‌ఐలో పది రోజులపాటు వర్క్‌షాపులో పాల్గొన్నారు. ఇదే సంస్థలో సిఇ ఎల్‌టి కోర్సు చేసి ఎందరో టీచర్లకు ఆంగ్లంలో శిక్షణ ఇస్తున్నారు.

నెలవారీ జరిగే స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల్లో ఉపాధ్యాయులకు ఆంగ్ల బోధనలో మెళకువలు చెబుతూ ఆంగ్లంలో మాట్లాడాలంటే భయపడే టీచర్లకు తాను రాసిన బుక్ ద్వారా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి హాయిగా ఇంగ్లీషులో మాట్లాడిస్తున్నారు. అలాగే ఆంగ్ల భాషలోనే కాకుండా మాతృభాష తెలుగులో కూడా పట్టు సాధించి కవిగా, రచయితగా అనేక కవి సమ్మేళనాల్లో పాల్గొని ప్రశంసాపత్రాలు అందుకున్నారు. శ్రీశ్రీ కళావేదిక, ఆదరణాలయ ట్రస్టు, సీసీ టీవీ సంస్థ పిలాంధ్రపికల్ సొసైటీ, నన్నయ యూనివర్సిటీ తెలుగు శాఖ వారి ద్వారా ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందుకున్నారు. తెలుగుతేజం అవార్డును అందుకున్నారు. నందిగామ నంది కళావాహిని వారిచే ఉగాది పురస్కారం పొందారు. 2012లో మండల ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందుకున్నారు. 2016లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. గ్రామ సచివాలయ ఉద్యోగులకు ఇండక్షన్ శిక్షణ ఇచ్చారు. ఇంటర్నేషనల్ థియోలాజికల్ సొసైటీ ద్వారా గౌరవ డాక్టరేట్ ఆఫ్ ది వినిటీని అందుకున్నారు.


ఆంగ్లాన్ని సులభంగా నేర్చుకోవాలని..


డివి.నరసయ్య, కొత్త మాలపల్లి పాఠశాల హెచ్ఎం, బొమ్మినంపాడు

ఆంగ్ల భాష అవసరం విపరీతంగా పెరిగిన నేపథ్యంలో సులభంగా నేర్చుకోవాలనే ఆలోచన నుంచే ఈ పుస్తకం పుట్టింది. విద్యార్థి దశలో ఆర్థిక స్థోమత లేక ఆంగ్లంలో వెనకబడటం వల్ల ఎదురైన కష్ట నష్టాలు తెలుసుకున్నాను. ఇంగ్లీష్ అంటే ఎక్కువ మంది భయపడుతుంటారు. ఏకాగ్రతతో చదివితే ఆంగ్లం ఎంతో సులువు. నాకు ఇంగ్లీష్ రాదు.. అనే భావనను విడనాడాలి. ఇప్పుడు ఎంతో తేలికైన పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. తెలుగుతోపాటు ఆంగ్లంలోనూ పట్టు సాధించాలి. సామాన్యులకు సైతం అర్థమయ్యేలా 'యూకెన్ స్పీక్ ఇన్ ఇంగ్లీష్' పుస్తకాన్ని రచించాను. ఈ పుస్తకాన్ని అప్పటి ఎంఎల్‌సిలు లక్ష్మణరావు, బి.నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఎంతోమందికి స్పోకెన్ ఇంగ్లీష్‌లో శిక్షణ ఇచ్చినందుకు గర్వంగా ఉంది.

ముదినేపల్లి మండల అధికారుల ఫోన్ నెంబర్లు

షేక్ లతీఫ్ పాషా	తహశీల్దార్	9849903976	ఎస్.తరుణి	గురజ పిహెచ్‌సి వైద్యాధికారి	8977980830
వై.రామకృష్ణ	ఎంపిడిఒ	9100084658	వి.మధుసూదనరావు	దేవపూడి పిహెచ్‌సి వైద్యాధికారి	9550768724
బి.అశోక్	డిప్యూటీ ఎంపిడిఒ	9441494570	బి.వేణుమాధవ్	వ్యవసాయ శాఖాధికారి	8331056823
ఎమ్‌డి షాదిక్‌పాషా	పంచాయతీరాజ్ ఎఇఇ	9866836391	వై.శేషగిరిరావు	గృహనిర్మాణ శాఖాధికారి	9440812171
వి.కృష్ణారావు	ఆర్‌డబ్ల్యూఎస్) ఎఇఇ	9100012138	పి.పూర్ణచంద్రరావు	విద్యుత్ శాఖాధికారి	9440812171
రామారావు	ఎంఇఒ-1	9963252051	కెవి.సత్యనారాయణ	పోల్రాజ్ కెనాల్ ఎఇఇ	9550589359
కె.నరేష్ కుమార్	ఎంఇఒ2	9502612927	బి.సిద్దార్థ	సిబి కెనాల్ ఎఇ	8500141726
కె.శ్రీనివాసరావు	ఎపిఎం	9441776645	ఎస్.రాజశేఖర్‌రెడ్డి	సర్వేయర్	9963191240
హేంబధరరావు	ఉపాధి హామీ ఎపిఒ	9154795860	యు.క్రాంతికుమార్	పశువైద్యాధికారి	9963191240
కె.ప్రతిమ	ఎఎస్ఒ	9441908027	వీరభద్రరావు	ఎస్ఐ	9440796428
సతీష్‌కుమార్	మత్స్య శాఖాధికారి	9849846897	బి.వెంకటరత్నం	అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్	9704272447
వి.శాంతిశ్రీ	ముదినేపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి	8074777954			









ప్రత్యామ్నాయ జర్నలిజానికి ప్రతీక ప్రజాశక్తి

(2వ పేజీ నుంచి)

అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయ నైశిత్యాన్ని నిలబెట్టడంలో విశేషకృషి చేసింది. రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకుల్లో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతలలో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు హనుమంతరావు సంపాదకీయం దానికి పెద్ద పెట్టుబడి కాగా, ఉత్సాహం, అంకితభావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంగా పనిచేశారు. అప్పటికే రంగంలో ఉన్న పత్రికలతో ధీటుగా అది ముందుకు సాగింది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా వామపక్ష లౌకిక శక్తుల ఐక్యతను పెంచడం దాని ప్రధాన నినాదమైంది. అప్పట్లో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి మద్దతునిస్తూనే విధానపరమైన అంశాల్లో నిక్కచ్చిగా విమర్శలు చేసేది.

1984 ఎన్నికల పోరాటంలో ప్రజాశక్తి ఇచ్చిన సమాచారం, ప్రత్యేక ఫీచరింగ్ నినాదాలు వంటివి అందరినీ ఆకర్షించాయి. 1985లో కారంచేడులో దళితులపై హత్యాకాండ జరిగింది. ఆ వార్తను ముందుగా ఇచ్చిన వాటిలో ప్రజాశక్తి ఒకటి. తర్వాత కూడా ఆ వివరాలను ప్రత్యేక ప్రాధాన్యతతో ఇస్తూ వచ్చింది. లౌకిక పార్టీల ఆధ్వర్యంలో సాగిన ఉద్యమాలకు ఎప్పుడూ ప్రజాశక్తి వాణిలా పనిచేస్తూ వచ్చింది. దానితో పాటు పలు శీర్షికల ద్వారా రాజకీయ, సైద్ధాంతిక చైతన్యం పంచిపెట్టింది.

1988 డిసెంబర్‌లో వంగవీటి మోహనరంగా హత్యానంతరం అల్లర్లు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. సంయమనంతో సమతుల్యతతో వ్యవహరించి వాస్తవాలను వెలికితీసి ప్రచురించింది. 1987 తర్వాత రాజీవ్‌గాంధీ బోఫోర్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. ఆ సమాచారాన్ని తేవడంతో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహించింది. హిందూ సహ సంపాదకునిగా ఉన్న ఎన్.రామ్ భోఫోర్సు కుంభకోణం తాలూకా కీలక పత్రాలను తమ పత్రికలో ప్రచురించడానికి అప్పటి సంపాదకులు అంగీకరించనందున ఇతర పత్రికల ద్వారా విడుదల చేశారు. తెలుగులో ఆయన ప్రజాశక్తిని ఎంచుకున్నారు. భోఫోర్స్ వార్తల ఫీచరింగ్‌తో వచ్చిన ప్రజాశక్తి సాయంత్రం మార్కెట్లో పెద్ద సంచలనమైంది. ఆ నేపథ్యంలో 1989లో కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వచ్చింది. రాష్ట్రంలోని తెలుగుదేశం ఓడిపోయి, కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో ప్రజాశక్తి రాజకీయ బాధ్యత పెరిగింది.

1990 ప్రజాశక్తికి మరోమలుపు. అందులో ఒకటి కంప్యూటర్ల ప్రవేశం. మరొకటి రంగురంగుల ప్రత్యేక సంచికల ప్రారం భం. అప్పటికే వివిధ దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశపెట్టాయి. కాస్త ఆలస్యమైనా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్య మ శ్రేయోభిలాషి కొండయ్య అందుకు దోహదపడ్డారు. 1999 మే 19 నుంచి కంప్యూటర్ మీద తేవాలనుకున్నది.. సిబ్బంది ఉత్సాహం వల్ల మే 1 నుంచే తేగలిగారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకు కంప్యూటర్‌పై చేసి, లేఅవుట్, పేస్టింగ్ చేసేవి. కానీ ప్రజాశక్తి ఒకేసారి పేజీనేషన్ చేయడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలను అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరి గైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది.

1991లో దశమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులను చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. చేతి కంపోజు నుంచి ఒకేసారి పేజినేషన్‌కు వెళ్లారంటే బూర్జువా దశను దాటి సోషలిస్టు దశలోకి ప్రవేశించారన్న మాట అని చమత్కరించారు. సుందరయ్య రాజకీయాలతో పాటు సాంకేతిక అభివృద్ధి గురించి తనతోతరచూ చర్చించేవారని, ప్రజాశక్తిని చూస్తుంటే ఆయన కలలు నిజమైనట్లు అనిపిస్తోందని రామ్ కరతాళధ్వనుల మధ్య అన్నారు. పదో వార్షికోత్సవానికి సోదర పత్రికల సంపాదకులందరూ హాజరై అభినందించారు. దశమ వార్షికోత్సవం వాస్తవానికి రాజకీయంగా, పత్రికాపరంగా కొత్త దశకు సూచన. తర్వాతకాలంలో పత్రిక అభివృద్ధి వేగం పుంజుకుంది. 1991లో సోవియట్ విచ్ఛిన్నం, 1992లో బాబ్రీ మసీదు విధ్వంసం వంటి సందర్భాల్లో ప్రజాశక్తి నిర్వహించిన పాత్ర దాన్ని ప్రగతిశీల లౌకిక శక్తులకు మరింత దగ్గర చేసింది.

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఇది తెలుగులో వామపక్ష పత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమి ది పేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1997లో విశాఖపట్నంలో మూడో ఎడిషన్ మొదలైంది. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మారింది.

కొత్త పుంతలు

2000లో నాటి చంద్రబాబు ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంతో ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో ప్రజాశక్తి పూర్తిగా మమేకమైంది. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా ఉన్న లోగో సహా అనేక మార్పులు జరిగాయి. 2001లో 20వ వార్షికోత్సవంలో తిరుపతి ఎడిషన్ మొదలైంది. ఇక ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, ఒంగోలు, రాష్ట్ర విభజన అనంతరం శ్రీకాకుళం, అనంతపురం ఎడిషన్లు వచ్చాయి. 2004 నుంచి జిల్లాల టాబ్లాయిడ్స్ కూడా మొదలయ్యాయి. సిబ్బంది పెరిగారు. పెరిగిన యంత్రాంగం, పునాది, మారిన ధృక్పథం ఇవన్నీ ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి.

కరోనా కష్టకాలం

కరోనా కష్టకాలంలో పత్రిక తీవ్ర ఒడిదుడుకులకు లోనైంది. అనివార్యంగా ఇతర పత్రికలతో పాటు టాబ్లాయిడ్ నిలిపివేసి మెయిన్‌లోనే రెండు బ్రాడ్ పేజీలు జిల్లా వార్తలకు కేటాయించి నడిపింది. సిబ్బంది కరోనా బారిన పడినా.. ఆర్థిక ఇబ్బందులు ముసురుకున్నా వెరవకుండా సిబ్బంది అకుంఠిత దీక్షతో ప్రజల సహకారంతో పత్రికను నిర్విరామంగా తీసుకొచ్చారు. సాధారణ పరిస్థితులు ఏర్పడ్డాక మళ్లీ టాబ్లాయిడ్ పునరుద్ధరణకు ప్రయత్నాలు చేస్తోంది. దానిలో భాగంగా ఇప్పటికే విజయవాడ, గుంటూరు, ఒంగోలు, విశాఖపట్నం ఉమ్మడి జిల్లాల్లో టాబ్లాయిడ్ తీసుకొస్తున్నారు. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత ఆర్థిక భారమైనా వెరవకుండా కొత్త జిల్లాల ప్రాతిపదికనే పేజీలు తీసుకొస్తున్నారు. ఎన్ని ఆటంకాలు.. ప్రతిబంధకాలు ఎదురైనా, ఆర్థిక సమస్యలు చుట్టుముట్టినా ప్రజల అండదండలే శ్వాసగా ప్రజాశక్తి 'ప్రతి అక్షరం.. ప్రజల పక్షం' నినాదానికి కట్టుబడి పురోగమిస్తుంది.

> సమాజం కొద్ది మంది మీద ఆధారపడి నడవదు. లేదా అదృష్టం వల్లనో, విధి ఫలితం వల్లనో నడవదు. పౌరుల చైతన్యపూర్వక కార్యాచరణ వల్ల నడుస్తుంది.
> ..ఆంటోనియో గ్రాంసీ





















చేయి చేయి కలుపుదాం.. అమరావతి నిర్మిద్దాం

రూ.వంద కోట్ల సేకరణే లక్ష్యం

అమరావతి బ్రాండ్ అంబాసిడర్, వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి

ప్రజాశక్తి - ముదినేపల్లి

రాష్ట్రంలోని యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలో నడిపించేందుకు అమరావతి బ్రాండ్ అంబాసిడర్, వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి తన వంతు బాధ్యతను నిర్వహిస్తున్నారు. చేయి చేయి కలుపుదాం.. స్వర్ణాంధ్రం సాధిద్దాం అనే నినాదంతో అమరావతి నిర్మాణం, అభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ రూ.116 విరాళాన్ని సిఆర్‌డిఎ ఖాతాలో జమ చేయాలని పిలుపునిచ్చారు. యువత, ప్రజలు తమ ఆర్థిక స్తోమత బట్టి విరాళాలు అందించి ప్రజా రాజధాని అమరావతి నిర్మాణంలో పాలు పంచుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

రూ.వంద కోట్ల విరాళాల సేకరణ

రాజధాని అమరావతి అభివృద్ధికి ఏడాదిలో రూ.వంద కోట్ల విరాళాలు సేకరించడం లక్ష్యంగా మొదలు పెట్టిన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది. అమరావతి బ్రాండ్ అంబాసిడర్, వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి రెండోసారి అమరావతి బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికై పని చేస్తున్నారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నయ్, విజయవాడ తదితర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తున్నవారి సంఖ్య ఎక్కువగా ఉంది. అమరావతిలో మాత్రం ఉద్యోగం చేస్తున్నవారు తక్కువగా ఉన్నారు. అమరావతి అభివృద్ధిలో యువతను భాగస్వాములను చేయాలనే ఉద్దేశం నుంచి రూ.116 సాయం ఆలోచన పుట్టింది.



సిఎం చంద్రబాబుతో అంబుల వైష్ణవి

రూ. 116 సాయం అందించండి

అమరావతి నిర్మాణం భావితరాల భవిష్యత్తుకు బాట నవ్యాంధ్ర నిర్మాత, స్వర్ణాంధ్ర సృష్టికర్త నారా వారి విజన్‌లో భాగంగా రాజధాని నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములను చేయడం కోసం తనకు ఈ గొప్ప అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి అంబుల వైష్ణవి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్‌గా నేను సైతం అంటూ తొలిఅడుగు వేస్తున్నట్లు చెప్పారు. అమరావతి అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి రూ.116 సాయం చేయాలని ప్రయత్నం చేయడంతో విశేష స్పందన వస్తుందని రాష్ట్ర మంత్రి నారాయణ వైష్ణవిని అభినందించారు.

ముదినేపల్లి, మండవల్లి మండలాలను కృష్ణాలో కలపాలి

జిల్లాల పునర్వ్యవస్థీకరణలో వైసిపి ప్రభుత్వం సరైన నిర్ణయాలు తీసుకోకపోవడంతో ప్రజలు మూడేళ్లుగా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. జిల్లాల పునర్విభజనలో భాగంగా కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా నుంచి ఏలూరు జిల్లాలోకి మార్చారు. దీంతో పరిపాలనలో స్పష్టత కొరవడింది. భౌగోళికంగా, పరిపాలనా పరంగా ఇబ్బందులు తప్పడం లేదు. ముదినేపల్లి, మండవల్లి మండలాలను కృష్ణా జిల్లాలోకి మార్చాలని కోరుతూ మంత్రి నారాయణకు వినతిపత్రం అందించారు. ఈ మండలాల పరిస్థితిని మంత్రి నారాయణకు అంబుల వైష్ణవి వివరించారు.



మున్సిపల్ మంత్రి నారాయణతో వైష్ణవి

విరాళాలు పంపించండి

అంబుల వైష్ణవి, అమరావతి బ్రాండ్ అంబాసిడర్, వైద్య విద్యార్థిని, ముదినేపల్లి

మన కలల రాజధాని నిర్మాణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, మేధావులు, లాయర్లు, డాక్టర్లు ప్రభుత్వ, ప్రయివేట్ ఉద్యోగులు, కార్మికులు, రైతులు బాధ్యతగా ప్రతిఒక్కరూ రూ.116 విరాళం పంపించాలి. యువత, ప్రజలు తమ ఆర్థిక స్తోమత బట్టి విరాళాలు అందించి ప్రజా రాజధాని అమరావతి నిర్మాణంలో పాలు పంచుకోవాలి.

విభిన్నమైన పాఠశాల ఇండో సాక్సన్



ఇండో సాక్సన్ స్కూల్ ఆవరణ

ప్రజాశక్తి - ముదినేపల్లి

ముదినేపల్లిలోని ఇండో సాక్సన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలకు సరిపోయే నిర్వచనం వైవిధ్య వ్యవస్థ కలిగిన పాఠశాల. ఈ పాఠశాలలోని విద్యార్థులు ఒత్తిడి లేని విద్యను ఆస్వాదిస్తారు. ఈ పాఠశాలలో శారీరక, మానసిక శిక్షలు దాదాపు నిషేధించబడ్డాయి. ముదినేపల్లి మండలంలో ఈ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో నిరంతరం టాపర్లుగా ఉన్నారు. 2025 పదో తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థిని కాగిత శృతి 590 మార్కులు సాధించి ముదినేపల్లి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ పాఠశాలలో, ఆటల కోసం ప్రతిరోజూ ఒక పీరియడ్‌ను కేటాయిస్తారు.



కాగిత శృతి,
టెన్త్ మండల టాపర్

విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి

సాధారణ విద్యా కార్యక్రమాలతో పాటు, నీట్ -ఐఐటి ఫౌండేషన్, సివిల్స్ ఫౌండేషన్, అబాకస్-వేద గణితం, రీజనింగ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్ వంటి సహ-పాఠ్య కార్యక్రమాలు కూడా సమాన ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం నుంచి ప్రేరణ పొంది, ఈ విద్యా సంవత్సరం నుంచి ఈ పాఠశాల తమ విద్యార్థులకు డ్రోన్ డిజైనింగ్, కోడింగ్ విత్ ఎఆర్, విఆర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లను ప్రవేశపెట్టింది. ఈ పాఠశాల కరాటే, క్లాసికల్ డ్యాన్స్ వంటి అదనపు పాఠ్యేతర కార్యకలాపాలను నేర్చుకునే అవకాశాలను కూడా అందిస్తుంది.

పలు క్రీడోత్సవాలు

ప్రతి సంవత్సరం ప్రారంభం నుంచే వార్షిక ఆర్ట్స్ డే, వార్షిక క్రీడా దినోత్సవం, వార్షిక సృజనాత్మకత దినోత్సవం, పాఠశాల వార్షికోత్సవం మొదలైన వాటిని తప్పకుండా నిర్వహిస్తారు.

ప్రత్యేక ప్లే స్కూల్

రెండున్నర సంవత్సరాల నుంచి మూడున్నర సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లల కోసం పాఠశాలలో ఒక ప్రత్యేక ప్లే స్కూల్ ఉంది. దీని ద్వారా వారి చిన్న వయస్సు నుంచే ప్లేవే పద్ధతిలో విద్యా భావనలను పెంపొందించడం ఎంతో ఉపయోగకరం.

రెండు దశాబ్దాలుగా...

దాదాపు రెండు విజయవంతమైన దశాబ్దాలను పూర్తి చేసుకున్న, కేరళ నుంచి వచ్చిన ఈ పాఠశాల యాజమాన్యం దేశంలోని వివిధ ప్రాంతాలకు, విదేశాలకు వందలాది మంది ప్రతిభావంతులైన విద్యార్థులను అందించింది. ముదినేపల్లిలోని గురజ రోడ్డులోని ప్రభుత్వ పశు వైద్యశాల ఎదురుగా, విశాలమైన, సంతోషకరమైన వాతావరణంలో ఈ పాఠశాల నడుస్తుంది.

ఇద్దరు మంత్రులను అందించిన ముదినేపల్లి

ప్రజాశక్తి – ముదినేపల్లి

ముదినేపల్లి నియోజకవర్గం 1962లో ఏర్పడింది. నాటి నుంచి 2004 వరకూ ఈ నియోజకవర్గానికి పదిసార్లు ఎన్నికలు జరిగాయి. ముదినేపల్లి అసెంబ్లీ నియోజకవర్గం మన రాష్ట్రంలోని పూర్వ నియోజకవర్గాల్లో ఒకటి. ఈ నియోజకవర్గం కృష్ణా జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒకటిగా ఉండేది. ఈ నియోజకవర్గాన్ని 2002లో ఏర్పాటైన డీలిమిటేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా సిఫార్సుల ఆధారంగా శాసనసభ నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా 2008లో రద్దు చేశారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో ముదినేపల్లి మండలాన్ని కైకలూరు నియోజకవర్గంలో కలిపారు. ముదినేపల్లి నియోజకవర్గంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏడుసార్లు, రెండుసార్లు తెలుగుదేశం పార్టీ గెలుపొందాయి. ఒకసారి కాజా రామనాథం ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. ఈ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉండేది.

యెర్నేని సీతాదేవి ముదినేపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుండి 1985, 1994ల్లో రెండుసార్లు ఎంఎల్ఏగా ఎన్నికయ్యారు. ఎన్‌టిఆర్ మంత్రివర్గంలో విద్యా శాఖ మంత్రిగా పని చేశారు. ఆమె పుట్టినిల్లు ముదినేపల్లి మండలం గురజ గ్రామం కావడంతో సీతాదేవికి ఈ ప్రాంతంతోనే ఎక్కువ అనుబంధం ఏర్పడింది. ఇటీవల యెర్నేని సీతాదేవి గుండెపోటుతో హైదరాబాదులో మృతి చెందారు.



పిన్నమనేని వెంకటేశ్వరరావు



యెర్నేని సీతాదేవి

పిన్నమనేని కోటేశ్వరరావు 1978, 1983 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందారు. అనంతరం పిన్నమనేని కోటేశ్వరరావు తనయుడు పిన్నమనేని వెంకటేశ్వరరావు 1989, 1999, 2004 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందారు. రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో గ్రామీణ నీటిపారుదల, విద్యాశాఖ మంత్రిగా, ఉన్నత విద్యాశాఖ మంత్రిగా పని చేశారు. ఈ నియోజకవర్గం నుంచి యెర్నేని సీతాదేవి, పిన్నమనేని వెంకటేశ్వరరావు మంత్రులుగా పని చేయడం విశేషం.



నాటి ముదినేపల్లి నియోజకవర్గ మ్యాప్

బొప్పన హనుమంతరావు రెండు సార్లు గెలుపు

1962, 1968లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనతా పార్టీ అభ్యర్థి కాజా రామనాధంపై బొప్పన హనుమంతరావు (కాంగ్రెస్) వరుసగా రెండుసార్లు గెలుపొందారు.

కాజా రామనాధం గెలుపు

1972లో ముదినేపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థి కాజా రామనాధం ఈ స్థానం నుండి గెలిచి ఎంఎల్ఎ అయ్యారు. తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారు.

రెండుసార్లు వరుసగా పిన్నమనేని కోటేశ్వరరావు గెలుపు

1978లో ముదినేపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థి పిన్నమనేని కోటేశ్వరరావు ఈ స్థానం నుండి గెలిచి ఎంఎల్ఎ అయ్యారు. 1983లో మరోసారి ముదినేపల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున పిన్నమనేని కోటేశ్వరరావు ఈస్థానం నుండి గెలిచి రెండోసారి ఎంఎల్ఎ అయ్యారు.

యెర్నేని సీతాదేవి గెలుపు

1985లో ముదినేపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసిన యెర్నేని సీతాదేవి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోనేరు రంగారావుపై గెలుపొంది ఎన్‌టిఆర్ మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా పని చేశారు.

పిన్నమనేని వెంకటేశ్వరరావు గెలుపు

1989లో ముదినేపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి పిన్నమనేని వెంకటేశ్వరరావు ఈస్థానం నుండి గెలిచి ఎంఎల్ఎ అయ్యారు. తెలుగుదేశం అభ్యర్థి వల్లభనేని బాబూరావుపై గెలుపొందారు.

యెర్నేని సీతాదేవి గెలుపు

1994లో ముదినేపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం అభ్యర్థి యెర్నేని సీతాదేవి ఈ స్థానం నుండి గెలిచి ఎంఎల్ఎ అయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి పిన్నమనేని వెంకటేశ్వరరావుపై గెలుపొందారు.

పిన్నమనేని వెంకటేశ్వరరావు గెలుపు

1999లో ముదినేపల్లి శాసనసభ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి వెంకటేశ్వరరావు తెలుగుదేశం అభ్యర్థి సీతాదేవిపై గెలుపొందారు. 2004లో కాంగ్రెస్ అభ్యర్థి పిన్నమనేని వెంకటేశ్వరరావు ఈ స్థానం నుండి మరోసారి గెలిచి ఎంఎల్ఎ అయ్యారు. తెలుగుదేశం అభ్యర్థి యెర్నేని సీతాదేవిపై ఆయన విజయం సాధించారు.



ముదినేపల్లి వై జంక్షన్



మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - కలిదిండి

మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు అన్నారు. మండలంలోని మట్టగుంటలో మత్స్యకారులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మత్స్యకార భరోసాతో రూ.20 వేల చొప్పున రాష్ట్రంలో 1,29,178 కుటుంబాలకు రూ.258 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. ఆదరణ - 3 పథకం ద్వారా రాష్ట్రంలో మత్స్యకారులందరికీ వలలు, పడవలు, మోటార్ సైకిళ్లు, మోపెడ్లు, ఐస్ బాక్సులు అందించనున్నట్లు తెలిపారు. వేట సమయంలో మరణిస్తే రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం అందిస్తుందని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఆండ్రాజు శ్రీనివాసరావు అన్నారు. మత్స్యకార సంఘం అధ్యక్షులు తిరుమలశెట్టి కమలదాసు, నడకుదిటి ఏడుకొండలు, తిరుమలశెట్టి వెంకటేశ్వరరావు, ఈశ్వర వరహాలుముడు, గోపాలకృష్ణ, ఒడుగు గోపాలం, బొడ్డు సామెలు, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కేన్సర్ వ్యాక్సిన్ ఇవ్వరాయే..!

రెండు జిల్లాల్లో ప్రబలుతున్న కేన్సర్ మహమ్మారి
స్క్రీనింగ్ పరీక్షల్లో వేలాది అనుమానిత కేసులు
మహిళలకు కేన్సర్ రాకుండా ముందస్తుగా హెచ్‌పివి వ్యాక్సిన్ అందుబాటులోకి
ప్రభుత్వాసుపత్రుల్లో హెచ్‌పివి వ్యాక్సిన్ వేయని పరిస్థితి
ప్రయివేటు ఆస్పత్రుల్లో వేయించాలంటే రూ.11 వేల వరకూ ఖర్చు
పెద్దమొత్తంలో ఖర్చు పెట్టలేక సామాన్యులు వ్యాక్సిన్‌కు దూరం
ప్రభుత్వాసుపత్రుల్లో హెచ్‌పివి వ్యాక్సిన్ వేయాలని కోరుతున్న జనం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో కేన్సర్ రోగుల సంఖ్య పెద్దఎత్తున పెరుగుతోంది. మారిన జీవన విధానం, ఆహారంలో మార్పులతో కేన్సర్ చుట్టుముడుతోంది. మహిళల్లో కేన్సర్‌ను ముందస్తుగా అడ్డుకునే హెచ్‌పివి (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చినప్పటికీ ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా అందించని పరిస్థితి. దీంతో కేన్సర్ నివారణకు ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 2024 నవంబర్ 14న ప్రభుత్వం రెండు జిల్లాల్లోనూ కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేపట్టింది. ఇప్పటి వరకూ పశ్చిమగోదావరి జిల్లాలో 18 ఏళ్లు దాటినా 10.94 లక్షల మందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించింది. ఈ పరీక్షల్లో 3,908 మంది ఓరల్ కేన్సర్ అనుమానితులు, 2,035 మంది బ్రెస్ట్ కేన్సర్, 1,798 మంది సర్వేకల్ కేన్సర్ అనుమానితులను గుర్తించారు. ఏలూరు జిల్లాలోనూ కేన్సర్ అనుమానిత కేసులు ఇదే రీతిన ఉన్న పరిస్థితి ఉంది. కేన్సర్ అనుమానిత కేసులు పెద్దసంఖ్యలో బయటపడుతున్నా ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కేన్సర్ నివారణకు మహిళలకు ఇచ్చే ముందస్తు వ్యాక్సిన్‌ను ఉచితంగా ప్రజలకు అందుబాటులో లేకుండా చేయడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



సొమ్ములు చెల్లిస్తే హెచ్‌పివి వ్యాక్సిన్

మహిళలకు కేన్సర్ రాకుండా అరికట్టేందుకు హెచ్‌పివి వ్యాక్సిన్ అందుబాటులోకొచ్చినా సామాన్యులకు అందని ద్రాక్షగానే మారింది. ఈ వ్యాక్సిన్‌ను ప్రభుత్వం ఉచితంగా అందించకపోవడంతో సామాన్య ప్రజానీకం ఈ వ్యాక్సిన్‌కు వేసుకోలేని పరిస్థితి నెలకొంది. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో దాదాపు 40 లక్షల జనాభా ఉంది. ఇందులో దాదాపు 20 లక్షల వరకూ మహిళా జనాభా ఉన్నారు. కేన్సర్‌కు సంబంధించిన ముందస్తు వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చినప్పటికీ ప్రభుత్వం ఉచితంగా ఇవ్వడం లేదు. వైద్యఆరోగ్య శాఖ ద్వారా బుధ, శనివారాల్లో మెదడువాపు, కామెర్లు, కోరింత దగ్గు, ధనుర్వాతం, కంటసప్పి వంటి అనేక వ్యాక్సిన్‌లను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది. కేన్సర్‌కు సంబంధించిన హెచ్‌పివి వ్యాక్సిన్ మాత్రం ఇవ్వడం లేదు. ఈ హెచ్‌పివి వ్యాక్సిన్ 14 ఏళ్లలోపు బాలికలకు రెండు డోసులు, అంతకు మించి వయస్సున మహిళలకు మూడు డోసులు ఇవ్వాల్సి ఉంటుంది. మొదటి డోసు తర్వాత మూడు నెలలకు మరొకటి, ఆరు నెలల తర్వాత మరో డోసు వేయాల్సి ఉంటుంది. ఇంతటి ముఖ్యమైన వ్యాక్సిన్ ప్రయివేటులో మాత్రమే దొరుకుతుంది. ప్రయివేటులో హెచ్‌పివి వ్యాక్సిన్ కొనుగోలు చేయాలంటే రూ.11 వేల వరకూ ఖర్చవుతున్న పరిస్థితి నెలకొంది. సామాన్య ప్రజానీకం అంత పెద్దమొత్తంలో ఖర్చు చేయలేక వ్యాక్సిన్ వేయించుకోవడం లేదు. కేన్సర్ అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కనీసం వ్యాక్సిన్ కూడా ఉచితంగా ఇవ్వకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మహిళల్లో అత్యధికం ఓరల్, బ్రెస్ట్ కేన్సర్‌లో ఎక్కువగా వస్తున్నాయి. కేన్సర్ వచ్చిన రోగులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా మారుతున్నాయి. ఆర్థికంగా తీవ్రంగా నలిగిపోతున్నారు. కేన్సర్ నిర్ధారణ పరీక్షలేవీ ఆరోగ్యశ్రీలో ఉండటం లేదు. పెట్‌స్కాన్ వంటివి చేయించాలంటే రూ.20 వేలు వరకూ ఖర్చవుతోంది. కేన్సర్ నిర్ధారణకు అయ్యే పరీక్షల ఖరీదు రూ.35 వేల వరకూ ఉంటుంది. కేన్సర్ వస్తే ఆ కుటుంబం అన్ని రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. అంతటి సమస్యాత్మకమైన కేన్సర్‌కు సంబంధించిన వ్యాక్సిన్‌ను ప్రభుత్వం ఉచితంగా అందించకపోవడం ఏమిటో అర్థం కాని పరిస్థితి. ప్రభుత్వం హెచ్‌పివి వ్యాక్సిన్ ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వేయాలని జనం కోరుతున్నారు.

భూసేకరణ వేగవంతం చేయాలి: కలెక్టర్



ప్రజాశక్తి - ఏలూరు

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల ఆర్అండ్ఆర్ భూసేకరణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి శనివారం పోలవరం ప్రాజెక్టు ఆర్అండ్ఆర్ భూసేకరణపై అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు, తూర్పుగోదావరి, మన్యం జిల్లాల్లోని పోలవరం నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీలో భాగంగా భూమికి భూమి, ఆర్అండ్ఆర్ కాలనీల నిర్మాణం తదితర పనులకుగాను జిల్లాలో 4434 ఎకరాల భూమి అవసరమని, ఇప్పటికే బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో 2181 ఎకరాల భూమిని గుర్తించామని తెలిపారు. నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీలో భాగంగా భూమికి భూమి, ఆర్అండ్ఆర్ కాలనీల నిర్మాణం తదితర పనులకుగాను జిల్లాలో మిగిలి ఉన్న భూసేకరణ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో భూసేకరణకు అవసరమైన భూములను గుర్తించాలని, గుర్తించిన భూములకు సంబంధించి భూసేకరణ ప్రకటనలు జారీ చేయాలని అన్నారు. భూసేకరణ కోసం భూమిని గుర్తించిన తర్వాత ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. భూములు గుర్తించిన తర్వాత ఆయా రైతులతో ఆర్‌డిఒ, డిఎస్‌పి స్థాయి అధికారులు చర్చించి వారి సమ్మతంతో గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. భూములకు సంబంధించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు చెల్లించవలసిన అన్ని చర్యలూ తీసుకోవాలన్నారు. భూసేకరణ స్నేహపూరిత వాతావరణంలో రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్‌డిఒ ఎం.అచ్యుతఅంబరీష్, చింతూరు ఐటిడిఎ పిఒ అపూర్వ భరత్, డిఆర్‌ఒ వి.విశ్వేశ్వరరావు, స్పెషల్ కలెక్టర్ ఎస్.సరళ వందనం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.

8 నుంచి ఇంటింటికీ సిపిఎం

ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

సిపిఎం ఆధ్వర్యంలో జరిగే ప్రజాందోళనలు, పోరాటాలకు మద్దతివ్వాలని, సిపిఎంకు ఆర్థిక సహకారాన్ని అందించాలని కోరుతూ ఈ నెల 8, 9, 10 తేదీల్లో ఏలూరు నగరంలో ఇంటింటికీ సిపిఎం పేరిట ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి తెలిపారు. శనివారం స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏలూరు నగరంలో ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అధికారులను, ప్రజాప్రతినిధులను డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన ఏలూరులోని ప్రజా సమస్యలను పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏలూరులో కొత్తూరు, పోణంగి, మాదేపల్లి ప్రాంతాల్లో ఇందిరమ్మ కాలనీలతోపాటు కుమ్మరిరేవులో నివాసముండే ప్రజలకు కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయలేదన్నారు. సరైన రోడ్లు లేక వర్షాకాలం వస్తే బురద, గోతులతో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్ల వల్ల ప్రయాణికులు కిందపడి తమ కాళ్లు చేతులు విరగ్గొట్టుకుని ఆసుపత్రుల పాలవుతున్నారని తెలిపారు. డ్రెయినేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో మురుగనీరు నిల్వ ఉండి విపరీతమైన దోమల వల్ల ఏలూరు ప్రజానీకం రోగాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వందల కొద్దీ కుటుంబాలు నివాసముంటున్న కాలనీలో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించకపోవడం ప్రభుత్వాల వైఫల్యంగా ఆయన అభివర్ణించారు. ప్రభుత్వ స్థలాల్లో పట్టాలిచ్చే జిఒ నెం.30 ద్వారా ఒక్కరికీ పట్టాలు ఇవ్వలేదని ఆరోపించారు. శనివారపుపేటకు వెళ్లే దారిలో ఉన్న కాజ్‌వే స్థానంలో వంతెన నిర్మించాలని ప్రజానీకం కోరుతున్నా అధికారులకు, ప్రజాప్రతినిధులకు పట్టడం లేదన్నారు. ఏలూరులోని లోబ్రిడ్జి నిత్యం మురుగునీటితో ఉంటుందని, గట్టిగా వర్షం కురిస్తే బ్రిడ్జిని మూసివేస్తారని, తద్వారా పవర్‌పేట రైల్వే గేటు వద్ద విపరీతమైన ట్రాఫిక్ ఇబ్బందులు ప్రజలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. పన్నులు పెంచడానికి ఏలూరును కార్పొరేషన్ చేశారే తప్ప నగర ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఆయన ఎద్దేవా చేశారు. పోణంగి, కొత్తూరు ప్రాంతాల్లోని టిడ్కో ఇళ్లు నేడు శిథిలావస్థకు చేరుకున్నాయని, ప్రభుత్వం మారినా లబ్ధిదారులకు న్యాయం జరగలేదని విమర్శించారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రిని మెడికల్ కాలేజీగా మార్చడంతో ప్రజలకు అందించే వైద్య సేవలు తగ్గిపోయాయని, సరైన మెడికల్ పరీక్షలు నిర్వహించే సౌకర్యాలు లేవని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం లేదని అన్నారు. ప్రజల కోసం, ప్రజా సమస్యలపై పోరాడే పార్టీకి ప్రజలే అండగా నిలవాలని, సిపిఎం నిర్వహిస్తున్న ఆందోళన, పోరాటాలకు మద్దతు తెలపాలని ఆయన కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న కాలంలో సిపిఎం ప్రజల కోసం, ప్రజలచే నిర్వహించే ఆందోళన కార్యక్రమాలకు ఆర్థిక సహకారాన్ని ప్రజలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 8, 9, 10 తేదీల్లో ఏలూరు నగరంలో ఇంటింటికీ సిపిఎం కార్యక్రమానికి సహకరించి జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం నగర కార్యదర్శి పంపన రవి, నాయకులు ఎం.ఇస్సాక్, జి.గోపీ తదితరులు పాల్గొన్నారు.

ట్రంప్ సుంకాలను ప్రభుత్వాలు వ్యతిరేకించాలి

రద్దు చేసేలా అమెరికాపై ఒత్తిడి తేవాలి
వామపక్షాల ఆధ్వర్యాన నిరసన

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతదేశంపై చేస్తున్న పెత్తనాన్ని వ్యతిరేకిస్తూ, ట్రంప్ విధించిన సుంకాలను రద్దు చేసేలా భారత ప్రభుత్వం అమెరికాపై ఒత్తిడి తేవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగా ప్రభాకర్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు యు.వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం వామపక్షాల పిలుపులో భాగంగా ఏలూరు పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ నిరసనకు సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బద్దా వెంకట్రావు అధ్యక్షత వహించారు. నాయకులు మాట్లాడుతూ భారతీయ సరుకుల కోసం దిగుమతులపై ట్రంప్ సర్కార్ సుంకాన్ని 50 శాతానికి పెంచడాన్ని నిరసించారు. భారతీయ సరుకులపై 50 శాతం దిగుమతి సుంకాన్ని విధించడం వల్ల మన దేశీయ ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. మన ఎగుమతులపై సుంకం పెంచి మరోవైపు అమెరికా నుండి వ్యవసాయ ఉత్పత్తులను పన్నులు లేకుండా దిగుమతి చేసుకోవాలని షరతులు పెడుతుందని విమర్శించారు. ట్రంప్ సర్కార్ భారత ప్రయోజనాలను, సార్వభౌమత్వాన్ని భంగం కలిగిస్తున్నా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నోరు మెదపకపోవడం గర్హనీయమన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించడానికి కూటమి ప్రభుత్వం కూడా ఏమాత్రం నిరసన వ్యక్తం చేయకపోవడం దుర్మార్గమన్నారు. దేశ ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిలబడాలని డిమాండ్ చేశారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారత ప్రభుత్వం పోరాడాలని నాయకులు డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో వామపక్షాల నాయకులు బండి వెంకటేశ్వరరావు, రెడ్డి శ్రీనివాస్ డాంగే, డిఎన్‌విడి.ప్రసాద్, ఆర్.లింగరాజు, కె.శ్రీనివాస్, పంపన రవికుమార్, యర్రా శ్రీనివాసరావు, ఎం.ఇస్సాక్, జి.గోపీ తదితరులు పాల్గొన్నారు.



ఏలూరులో...


చింతలపూడిలో...

కుక్కునూరు రూరల్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధిస్తున్న సుంకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకించాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో శనివారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎర్రంశెట్టి నాగేంద్రరావు మాట్లాడుతూ భారతీయ సరుకుల దిగుమతులపై సుంకాన్ని 50 శాతానికి పెంచుతూ ట్రంప్ తీసుకున్న నిర్ణయంతో భారత ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. ఆక్వా, టెక్స్‌టైల్స్, గార్మెంట్స్ వంటి ఉత్పత్తుల ధరలు ఘోరంగా పడిపోయాయిని తెలిపారు. అన్ని విధాలుగా ట్రంప్ సర్కార్ భారత ప్రయోజనాలను, సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తున్నా కేంద్రంలోని మోడీ నోరుమెదపడం లేదన్నారు. అనంతరం తహశీల్దార్ రమేష్‌బాబుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు కొన్నె లక్ష్మయ, కె.కల్లయ్య, కురాకుల బాబూరావు, వరకా శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి : అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంపు విధించిన టారీఫ్‌ల పెంపునకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు జీలుగుమిల్లి జగదంబ కూడలిలో జాతీయ రహదారిపై వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఈబిచర్ల భూషణం, సిపిఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు మాట్లాడారు. అమెరికా బెదిరింపులకు లొంగిన మోడీ ప్రభుత్వం అక్కడి నుంచి దిగిమతి అయ్యే వ్యవసాయ ఉత్పత్తులకు పన్నులు తగ్గిచేంశారని, దీంతో భారతదేశంలో రైతులకు ఇప్పుడున్న గిట్టుబాటు ధర కూడా రాకుండా తగ్గిపోతుందని చెప్పారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు కట్టం నాగేశ్వరరావు, కరక నాగన్న, వెంకటేశ్వరరావు, ఎడ్లపల్లి నాగేశ్వరరావు, దాకారపు సత్యనారాయణ, సిపిఎం నాయకులు కొండలరావు, తెల్లం సంకురుడు, దాసరి రామారావు, తదితరులు పాల్గొన్నారు.



జీలుగుమిల్లిలో..

బుట్టాయగూడెం : బుట్టాయగూడెం సెంటర్‌లో అఖిలభారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యులు కారం రాఘవ మాట్లాడుతూ భారతదేశంపై అమెరికా అనుసరిస్తున్న విధానాలు సమంజసంగా లేవని ఖండించారు. దీంతో ఆక్వా, టెక్స్‌టైల్స్, గార్మెంట్స్ వంటి ఉత్పత్తుల ధరలు ఘోరంగా పడిపోయాయని విమర్శించారు. రొయ్యలు, చేపల రైతులు తీవ్ర సంక్షోభంలో కూరుక్కుపోయారన్నారు. అఖిలభారత రైతు కూలీ సంఘం మండల నాయకులు తగరం బాబూరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఒడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు వెట్టి భారతి, పిడిఎస్‌య జిల్లా ఉపాధ్యక్షులు బన్నే వినోద్, న్యాయవాది భాషా శ్యాంబాబు, అఖిలభారత రైతు కూలీ సంఘం మండల నాయకులు కాకడ కన్నారావు, కలుముల రాముడు, కుంజా రవి, పాయం మూకరాజు, కరకాల ప్రతాప్, దాడి మారయ్య, మల్లం చలపతి, తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడి : స్థానిక బోసుబొమ్మ సెంటర్ నుంచి పాత బస్టాండ్ వరకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ పి.పాండురంగారావు, సిపిఐ మండల కార్యదర్శి తుర్లపాటి బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెడ్ స్టార్ నాయకులు డి.రంగనాథ్, పాక సర్వేశ్వరరావు, సిపిఐ నాయకులు కె.గురవయ్య, దంతా కృష్ణ మాణిక్యాలరావు, అమ్ములు. కృష్ణ, సిపిఎం నాయకులు ఎస్.సూర్యకుమార్, రామిశెట్టి సత్యనారాయణ, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.


కుక్కునూరులో...

75,777 మెట్రిక్ టన్నుల ఎరువులు పంపిణీ

అందుబాటులో 2,194 మెట్రిక్ టన్నుల యూరియా
సమస్యలు లేకుండా పంపిణీ చేయాలి
కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటివరకు 75,777 మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు అందించామని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి చెప్పారు. సెప్టెంబర్ 10, 13 తేదీల్లో మరో వెయ్యి మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 2,194 మెట్రిక్ టన్నుల యూరియా, 2,982 మెట్రిక్ టన్నుల డిఎపి, 4,612 మెట్రిక్ టన్నుల ఎంఒపి, 13,320 మెట్రిక్ టన్నుల ఎన్‌పికె, 5,715 మెట్రిక్ టన్నుల ఎస్ఎస్‌టి మొత్తం 28,823 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లాలోని రైతులకు ఎటువంటి ఎరువుల కొరతా లేకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. ఎప్పటికప్పుడు మార్క్‌ఫెడ్, వ్యవసాయ, సహకార శాఖాధికారులను అప్రమత్తం చేయడంతో జిల్లాలో ఎరువుల పంపిణీలో ఎటువంటి సమస్యలూ లేకుండా రైతులకు సజావుగా ఎరువులు అందిస్తున్నామన్నారు. జిల్లాకు చేరుకున్న ఎరువులను సొసైటీలకు సక్రమంగా చేరేలా జిల్లా సహకార శాఖాధికారి ఆరిమిల్లి శ్రీనివాసరావు, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ సిహెచ్.ప్రసాద్‌గుప్త, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా పర్యవేక్షించాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా సొసైటీల వద్ద రైతులకు షామియానాలు, కుర్చీలు వేయించాలని, తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులుగా కనకారావు, ఇసాక్

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) ఏలూరు నగర నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వైఎస్.కనకారావు, మంచెల్ల ఇసాక్ ఎన్నికయ్యారు. సిఐటియు 16వ నగర మహాసభలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్ తెలిపారు. వివరాలను పత్రికలకు విడుదల చేశారు. రానున్న మూడేళ్ల కాల పరిమితికి నూతన కమిటీ ఎన్నికైందన్నారు. కోశాధికారిగా వివిఎన్.ప్రసాద్, నగర ఉపాధ్యక్షులుగా జె.గోపీ, పి.రవికుమార్, రజని, సహాయ కార్యదర్శులుగా ఎర్ర రాంబాబు, షేక్ షమీమా, సిహెచ్.అమర్‌కుమార్, లోకేశ్వరి, నగర కమిటీ సభ్యులుగా మరో 15 మంది ఎన్నికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నూతన నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కనకారావు, ఇసాక్ మాట్లాడుతూ నగర పరిధిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తామన్నారు. కనీస వేతనాలు అమలు కోసం పెరిగిన ధరలకు అనుగుణంగా వేతన ఒప్పందాల కోసం పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు.


కనకారావు


ఇసాక్


ఆంధ్ర కబడ్డీ లీగ్ జట్టుకు లోవబాబు ఎంపిక

జంగారెడ్డిగూడెం : ఛత్రపతి శివాజీ త్రిశతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి లోవబాబు (బిఎ పొలిటికల్ సైన్స్) యువ ఆంధ్ర కబడ్డీ లీగ్ జట్టుకు ఎంపికైనట్లు కాలేజీ ప్రిన్సిపల్ ఎన్.ప్రసాద్ బాబు తెలిపారు. కళాశాలలో ప్రిన్సిపల్ అధ్యక్షతన శనివారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎన్.ప్రసాద్‌బాబు మాట్లాడుతూ స్టేట్ కబడ్డీ లీగ్‌లో భీమవరం గ్లాడియేటర్స్ టీమ్‌లో ఎంపికై విజయవాడలో కళాశాల తరపున ఆడినందుకు లోవబాబుకు అభినందనలు తెలిపారు. కళాశాల తరపున ఏమైనా ప్రత్యేక ట్రైనింగ్ కావాలంటే ఇప్పిస్తామని, కబడ్డీపై పట్టు వదలకుండా క్రీడారంగంలో మంచి స్థానాన్ని కైవసం చేసుకోవాలని చెప్పారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో కూడా ముందంజలో ఉండటం అభినందనీయమన్నారు. కళాశాల ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.మధు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడారంగంలో మంచి స్థాయిలో ఉంటే ప్రత్యేక ఉద్యోగ అవకాశాలు కూడా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ నిట్టా వినయ్, పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు ఎం.శ్రీనివాసరావు, కామర్స్ అధ్యాపకులు డాక్టర్ కె.ఉత్తమ్‌సాగర్, రసాయన శాస్త్ర అధ్యాపకులు యు.వెంకటాచార్యులు పాల్గొన్నారు.

నిలువెల్లా ఆందోళన

వరద గోదావరి, యూరియా సమస్య వంటివి అటు విలీన, లంక గ్రామాల ప్రజలతోపాటు రైతులను ఆందోళనకు గురి చేశాయి. అదే సమయంలో గ్రీన్‌ఫీల్డ్ హైవేను ఆనుకుని భూములున్న రైతులు సర్వీసు రోడ్లు లేకపోవడం వల్ల పడుతున్న ఇబ్బందులు పరిష్కరించాలని, వెంటనే సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరుతూ వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహించడంతో అధికార యంత్రాంగం రంగంలోకి దిగి పరిశీలన చేపట్టింది.

వరద గోదావరి ఈ సీజన్‌లో అత్యధిక రోజులు విలీన, లంక గ్రామాల ప్రజలతో దోబూచులాడింది. భద్రాచలంలో రెండో ప్రమాద హెచ్చరిక దాటడం వరకే పరిమితమైనా చాలా రోజులు మొదటి ప్రమాద హెచ్చరికను ఆనుకుని వరద ఉధృతి కొనసాగడం, తగ్గినట్లు తగ్గి వెనువెంటనే పెరగడం అటు కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని ప్రజలను చాలాకాలం జల దిగ్బంధంలో ఉంచడంతోపాటు పశ్చిమగోదావరి జిల్లాలోని లంక గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బంది కల్గించింది. అటు విలీన, ఇటు లంక గ్రామాల్లో పంటలు నీట మునిగి దెబ్బతిన్నాయి. సుమారు 20 రోజులపాటు గోదావరి వరద తాకిడి కొనసాగడంతో ముంపు మండలాల్లోని ప్రజలు నిత్యావసరాల కోసం ఇబ్బందులు పడ్డారు. తమకు ఈ అవస్థలు ఇంకెన్నాళ్లని, తమకు ప్రభుత్వం ఇవ్వాల్సిన పరిహారం, ప్యాకేజీ ఇచ్చి పునరావాస కాలనీల నిర్మాణం పూర్తి చేయాలని అక్కడి ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్నారు. ఈ 20 రోజులపాటు ఉపాధి కోల్పోయామని, దీనివల్ల కుటుంబాలు గడిచే పరిస్థితి ఉండటం లేదని వాపోతున్నారు. ప్రతి వర్షాకాలం సీజన్‌లోనూ మూడు నుంచి నాలుగు నెలలపాటు బిక్కుబిక్కుమంటూ గడపాల్సి వస్తోందని లబోదిబోమంటున్నారు. ఈసారి వరద హెచ్చరికలు వచ్చిన సందర్భంలో జిల్లా అధికారులు తమ గ్రామాల్లో పర్యటించి పునరావాస కేంద్రాలకు రావాలని చెప్పారని, అలాగే ప్రభుత్వం నిత్యావసరాలు అందిస్తుందని చెప్పి అమలు చేశారని చెబుతున్నారు. అయితే ఆ తర్వాత తమను పట్టించుకున్న నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను ప్రతిరోజూ ఆందోళనకు గురి చేసే బదులు ప్రభుత్వం చట్టప్రకారం తమకు పరిహారం, ప్యాకేజీ, పునరావాసం అందిస్తే తాము ఈ కష్టాల నుంచి విముక్తి పొందుతామని, ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని నిర్వాసితులు కోరుతున్నారు.



గ్రీన్‌ఫీల్డ్ హైవే దేవరపల్లి నుంచి ఇటు సత్తుపల్లి వరకూ మన జిల్లాలో కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం, టి.నర్సాపురం, చింతలపూడి మండలాల మీదుగా సాగింది. ఈ హైవే నిర్మాణం సమయంలోనే రైతుల సమస్యలు పరిష్కరిస్తామని కలెక్టర్ సమక్షంలో జరిగిన చర్చల్లో అటు హైవే అధికారులు, ఇటు కాంట్రాక్టర్ సైతం హామీ ఇచ్చారు. అదే సమయంలో తమ ప్రాంతం గుండా హైవే వెళుతుండటంతో తమకు మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడుతుందని, తమ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయా ప్రాంతాల ప్రజలు భావించారు. అయితే కేంద్రంలోని కార్పొరేట్ల అనుకూల బిజెపి ప్రభుత్వం పేరుకు గ్రీన్‌ఫీల్డ్ హైవే అంటే పొలాల్లోంచి వెళ్లే హైవేగాని, ఆయా ప్రాంత ప్రజల రాకపోకలకు ఉపయోగించుకునేది కాదన్నట్లు ఎక్కడా సర్వీసు రోడ్లు నిర్మించకుండా చేతులెత్తేసింది. జంగారెడ్డిగూడెం వెళ్లే మార్గంలో ఒక చోట, చింతలపూడి మండలంలో ఒక చోట మాత్రమే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు ఇచ్చినా అక్కడ కూడా సర్వీసు రోడ్లు వంటివి అవసరాలకు అనుగుణంగా నిర్మించలేదు. ఈ క్రమంలో హైవే అవతల భూములున్న వారు తమ పంటలను తెచ్చుకోవడానికి, ఆయా భూముల్లోకి ప్రతిరోజూ వెళ్లడానికి అవకాశం లేకుండాపోయింది. అండర్‌పాస్‌లు సైతం లోపభూయిష్టంగా నిర్మించారు. దీనిపై గతంలో కలెక్టరేట్ వద్ద హైవే భూనిర్వాసిత రైతులు ఆందోళన చేపట్టగా సాక్షత్తూ కలెక్టరే వెంటనే అధికార బృందం సమస్యలు పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చినా ఆచరణకు నోచుకోలేదు. దీనిపై మరోసారి నిర్వాసిత రైతులు రోడ్డెక్కగా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఎట్టకేలకు అధికారులు కదిలి సమస్యలు పరిశీలించారు. చావుకబురు చల్లగా చెప్పినట్లు గ్రీన్‌ఫీల్డ్ హైవేకు సర్వీసు రోడ్లు ప్రొవిజన్ లేదని చెప్పడం గమనార్హం. మరి కలెక్టర్ ఎలా స్పందిస్తారో, రైతుల సమస్యల పరిష్కారానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి. అదే సమయంలో చింతలపూడి ఎంఎల్ఎ సొంగా రోషన్‌కుమార్ సైతం సమస్యను పరిశీలించారు. ఆయన ఎంపీ మహేష్‌కుమార్‌తో మాట్లాడి సర్వీస్ రోడ్లపై కేంద్రం మంత్రితో మాట్లాడితే కచ్చితంగా రైతుల సమస్యలు పరిష్కారమవుతాయి. ఆ దిశగా ప్రజాప్రతినిధులు స్పందిస్తారో లేదో వేచిచూడాలి.

- వివిఎస్‌ఎస్‌వి.ప్రసాద్

నిర్వాసిత భూముల్లో భూ వివాదం

ఏళ్లు గడుస్తున్నా సమస్య పరిష్కరించని రెవెన్యూ యంత్రాంగం

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

అధికారుల నిర్లక్ష్యం నిర్వాసిత గిరిజనులకు, స్థానిక గిరిజనుల మధ్య భూ వివాదాలు సృష్టిస్తున్నాయి. ఇదే భూమిలో గత కొన్నేళ్లుగా ఇరు గ్రూపుల మధ్య గొడవలు జరుగుతున్నా అధికారుల తీరు ఆందోళన కలిగిస్తుందని పలువురు నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్వాసితులకు కేటాయించిన భూముల్లో స్థానిక గిరిజనులకు పట్టాలున్నాయని ఒకసారి, కోర్టు ఆర్డర్ ఉందని మరొకసారి వస్తూ ఇరు గ్రూపుల మధ్య వివాదాలు జరుగుతున్నా అధికారులు మాత్రం శాశ్వత పరిష్కారం చూపట్లేదు. దీంతో గొడవలు తారా స్థాయికి చేరుతున్నాయి. మండలంలోని పి.నారాయణపురం రెవెన్యూ పరిధిలో పోలవరం ముంపు గ్రామాలు టేకూరు, గాజులగొంది నిర్వాసితులకు కేటాయించిన 179, 182 సర్వే నెంబర్ల భూముల్లో ఉన్న పామాయిల్ తోటలో స్థానిక గిరిజనులు కొంతమంది ప్రవేశించి పామాయిల్ గెలలు నరికి అక్రమంగా తరలిస్తుండగా నిర్వాసితులు అడ్డుకున్నారు. దీంతో రెండు గ్రూపుల మధ్య వివాదం నెలకొంది. విషయాన్ని పోలీస్ స్టేషన్‌కు చేరవేయడంతో సిఐ వెంకటేశ్వరావు, ఎస్ఐ క్రాంతికుమార్ సంఘటన స్థలానికి చేసుకున్నారు. నిర్వాసితులతో, స్థానిక గిరిజనుల వైపు నుంచి కొందరిని పిలిచి రెండు గ్రూపులతో మాట్లాడి ఆందోళన కారులను శాంతింపచేసే ప్రయత్నం చేశారు. పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో పామాయిల్ గెలలను స్వాధీనం చేసుకుని ట్రాక్టర్‌లలో లోడ్ చేసి కాటాకు తరలించారు.

ఉపాధి హామీని పకడ్బందీగా అమలు చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.జీవరత్నం

ప్రజాశక్తి - జీలుగుమిల్లి



మహాసభలో మాట్లాడుతున్న నేత

ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.జీవరత్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని గాజులగొంది నిర్వాసిత కాలనీలో మండల పదో మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్లో రూ.2,50,000 కోట్లు కేటాయించి ఈ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఏజెన్సీ ఏరియాలో పోలవరం నిర్వాసితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.రామకృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యురాలు టి.ముత్యాలమ్మ, మండల కార్యదర్శి కారం నాగ దుర్గ, నాయకులు కె.జగదీష్‌ప్రసాద్, జయమ్మ, శేఖర్, సోయం జయమ్మ, కారం ఆదిలక్ష్మి, శ్రీహరి, సవలం మహాలక్ష్మి, వీర వెంకట నాగలక్ష్మి, రైతు సంఘం జిల్లా నాయకులు సిరిబత్తుల సీతారామయ్య, సిఐటియు మండల కన్వీనర్ కొండలరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్ 01 ఇరువర్గాలతో మాట్లాడుతున్న సి ఐ, ఎస్ ఐ..


ఆర్అండ్‌బి రోడ్లలో జంగిల్ క్లియరెన్స్

ప్రజాశక్తి - ముసునూరు

ఆంధ్ర రాష్ట్ర గృహ నిర్మాణ, పౌర సంబంధాల సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆదేశాల మేరకు జంగిల్ క్లియరెన్స్ చేపట్టినట్లు పార్టీ మండలాధ్యక్షులు గద్దె రఘుబాబు తెలిపారు. మండలంలోని నేలపాటి వారికుంట నుంచి చింతలవల్లి వరకు జంగిల్ క్లియరెన్ ద్వారా చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజుల క్రితం మండలంలోని పలు గ్రామాల నాయకులు మంత్రి కొలుసు పార్థసారథిని కలిసి మండలంలో ఆర్అండ్‌బి రోడ్లన్నీ జంగిల్‌తో మూసుకుపోయి ఉన్నాయని, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి కొలుసు పార్థసారథి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి మండలంలో ఆర్అండ్‌బి రోడ్లు మొత్తం జంగిల్ క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఒక వారం క్రితం టెండర్లు పూర్తి చేసుకుని కాంట్రాక్టర్ ద్వారా పనులు ప్రారంభించినట్లు తెలిపారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి - ఆగిరిపల్లి



ఆగిరిపల్లి : కార్డుల పంపిణీ

సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఈదులగూడెం పిఎసిఎస్ త్రిసభ్య కమిటీ ఛైర్మన్ ఈలప్రోలు శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని ఈదులగూడెం గ్రామంలో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను ఆయన టిడిపి మండల ఉపాధ్యక్షులు ఆరేపల్లి శివయ్యతో కలిసి ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆయా టిడిపి గ్రామ నాయకులు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షులు ఎన్.వేణు, ఎన్.హరిబాబు, కె.కోటేశ్వరరావు, దీనరాజ్‌లు పాల్గొన్నారు.

ముసునూరు : సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అందాలంటే రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలని తహశీల్దార్ డి.ప్రశాంతి అన్నారు. మండలంలోని వేల్పుచర్ల గ్రామంలో టిడిపి గ్రామ నాయకులు గరికముక్కు నాని, మానం ఘంటేశ్వరరావు ఆధ్వర్యంలో స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గరికముక్కు నాని మాట్లాడుతూ కుటుంబ ఆర్థిక అభివృద్ధికి రేషన్ కార్డు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ పల్లిపాము నవిన్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ముసునూరు : సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు రైస్ కార్డులు ఎంతో ఉపయోగపడతాయని టిడిపి మండలాధ్యక్షులు గద్దె రఘుబాబు అన్నారు. మండలంలోని గుడిపాడు, గుళ్లపూడి గ్రామాల్లో శనివారం స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రఘుబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందాలంటే రైస్ కార్డులు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు మందలపు ధర్మరాజు, కొల్లి గంగారం, కొల్లి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

బిసి హాస్టల్‌ను తరలించడం సరికాదు

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

బిసి బాలుర వసతి గృహాలను ఏజెన్సీ ముఖ ద్వారమైన కొయ్యలగూడెం పట్టణం నుం,ఇ తరలించకుండా మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలోనే కొనసాగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో ప్రధాన రహదారి వద్ద గత రెండు రోజుల నుంచి ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్ అధ్యక్షతన సిపిఐ మండల కార్యదర్శి ఆంజనేయరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరాహార దీక్షకు శనివారం మన్నవ కృష్ణ చైతన్య సంఘీభావం తెలిపారు.

నేరాలు - ఘోరాలు

నేల బావిలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ముసునూరు

ప్రమాదవశాత్తు నేల బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని అన్నపనేనివారిగూడెం గ్రామానికి చెందిన ఉమ్మడి వెంకట నాగ కిషోర్ (31) శుక్రవారం వ్యవసాయ పనుల నిమిత్తం ఆయన పొలంలో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ నేల బావిలో జారి పడిపోగా ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది సహకారంతో గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం కిషోర్ మృతదేహం లభ్యమైంది. మృతునికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు.

పశు మాంసం తరలిస్తున్న లారీ పట్టివేత

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

ఉత్తర ప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు పశు మాంసాన్ని తరలిస్తున్న లారీని స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వి.క్రాంతికుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం స్థానిక హెచ్‌పి గ్యాస్ గోడోన్ సమీపంలో అర్ధరాత్రి సమయంలో వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్న ఓ లారీని ఆపి తనిఖీ చేశారు. అందులో సుమారు 12 టన్నుల పశు మాంసాన్ని గుర్తించినట్లు తెలిపారు. దీనిని హైదరాబాద్‌లో విక్రయించడానికి తరలిస్తున్నట్లు చెప్పారన్నారు. లారీని స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

దళితులపై దాడి దారుణం

నిందితులను కఠినంగా శిక్షించాలి
సిపిఎం జిల్లా కమిటీ

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్


కైకలూరు మండలం దానగూడేనికి చెందిన దళిత యువకులపై జనసేన పార్టీకి చెందిన ఆధిపత్య సామాజిక తరగతి పెత్తందారులు మారణాయుధాలతో దాడి చేసిన సంఘటనపై వెంటనే పోలీస్ ఉన్నతాధికారులతో విచారణ జరిపించాలని, నిందితులపై ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ వంటి కఠినమైన చట్టాలు పెట్టి అరెస్టు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి ఒక ప్రకటన విడుదల చేశారు. కైకలూరు మండలం దానగుడేనికి చెందిన దళిత యువకులు పైదాసు అజయ్, బొంతుపల్లి దినేష్‌లను కులం పేరుతో దూషిస్తూ రాడ్లతో జనసేన పార్టీకి చెందిన ఆధిపత్య సామాజిక తరగతి పెత్తందారి యువకులు దాడి చేయడంతో గాయాలపాలైన దళిత యువకులను వైద్యం కోసం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారని తెలిపారు. అజయ్, దినేష్‌లు కైకలూరు నుంచి బియ్యం తీసుకొని తమ మోటార్ సైకిల్‌పై వస్తుండంగా డిజె సౌండ్ సిస్టం పెట్టి రోడ్డుకు అడ్డంగా డ్యాన్సులు చేస్తున్న జనసేన పార్టీకి చెందిన కాపు సామాజిక తరగతి యువకులు ఏడుగురు విచక్షణారహితంగా అజయ్‌ని కత్తితో పొడిచి, రాడ్డుతో తల మీద కొట్టారని, అడ్డువచ్చిన దినేష్‌పై కూడా దాడికి పాల్పడ్డారని సంఘటన ప్రత్యక్షంగా చూసినవారు తెలియజేస్తున్నారని తెలిపారు. న్యాయస్థానాలు, కోర్టులు, చట్టాలు ఎన్ని ఉన్నా, ఎవరు అధికారంలో ఉన్నా దళితులకు, గిరిజనులకు అన్యాయమే జరుగుతోందని పేర్కొన్నారు. అజయ్, దినేష్‌లపై దాడి చేసిన వారిని వెంటనే పోలీస్ ఉన్నతాధికారులు అరెస్టు చేయాలని, ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, 307 మర్డర్ కేసు పెట్టాలని, కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు.

కెవిపిఎస్ పరామర్శ

ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న బాధితులు అజయ్, బొంతుపల్లి దినేష్‌లను కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఫ్రాన్సిస్ పరామర్శించారు. దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫ్రాన్సిస్ మాట్లాడుతూ నిందితులపై ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, 307 మర్డర్ కేస్ నమోదు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా దళిత, ప్రజాసంఘాల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దానగూడెం గ్రామ దళితులకు రక్షణ కల్పించాలని కోరారు.

దళితులపై దాడులు అమానవీయం : మాల మహానాడు

ఏలూరు స్పోర్ట్స్ : దళితులపై దాడులకు పాల్పడడం అమానవీయమని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అబ్బూరి అనిల్ అన్నారు. దాడికి పాల్పడిన వారిపై



బాధితులను పరామర్శిస్తున్న ఫ్రాన్సిస్

కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఉద్యమం చేపడతామన్నారు.

నిందితులను శిక్షించాలి : జనసేన

దానగూడెం ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని జనసేన ఉమ్మడి కృష్ణా జిల్లాల అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ అన్నారు. క్షతగాత్రులను ఆయన జనసేన నాయకులతో కలిసి పరామర్శించారు. ఇటువంటి దాడులు జరగడం సరికాదన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులను కోరామని ఆయన తెలిపారు. వీరితోపాటు జనసేన మమ్మారెడ్డి నాగమల్లేశ్వరరావు, బెల్లపు కొండ వెంకన్నబాబు, మైకాపుల రామాంజనేయులు, చెన్నంశెట్టి నందకిషోర్, మోటే పల్లి హనుమ ప్రసాద్, కడిమి శివ, బాబువీరంకి పండు, కస్తూరి, సాయి, తేజస్విని పాల్గొన్నారు.

కార్యదర్శిని విధుల నుంచి తప్పించాలి

ఉనికిలి సర్పంచి మరియమ్మ

ప్రజాశక్తి - మండవల్లి

కార్యదర్శిని విధుల నుంచి తప్పించే వరకు ఆందోళన విరమించేది లేదని ఉనికిలి సర్పంచి ఇమిడి మరియమ్మ అన్నారు. సర్పంచి అనే విలువ లేకుండా గ్రామ అభివృద్ధికి ఆటకంగా మారిన కార్యదర్శిపై చర్య చేపట్టాలని కోరుతూ ఎంపిడిఒ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న నిరాహార దీక్ష రెండో రోజు శనివారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉనికిలి గ్రామాభివృద్ధికి కార్యదర్శి ఆటకంగా మారారని, సర్పంచి అనే గౌరవం లేకుండా ఏం చెప్పకుండా ఇష్టం వచ్చినట్లు నడుచుకుంటూ అడుగడుగున అవమానిస్తున్నారన్నారు. దీనిపై ఇఒపిఆర్‌డి లక్ష్మీనారాయణ, ఎంపిడిఒ రామలింగేశ్వరరావు శిబిరం వద్దకు చేరుకుని సర్పంచితో మాట్లాడారు. ఇరువురి మధ్య నెలకొన్న సమస్యను పరిష్కరించుకునే విధంగా ఇరువురిని డివిజన్ కార్యాలయానికి సోమవారం రావాలని అధికారులు తెలిపారని వారు ఆమెకు తెలిపారు. ఏ అధికారైన ఇక్కడికి వచ్చి సమాధానం చెప్పాలని ఎక్కడికి వెళ్లేదే లేదని, గత రెండు సంవత్సరాలుగా ఎన్నో ఇబ్బందులు పడుతున్న ఏ అధికారి పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - టి.నరసాపురం

ముఖ్యమంత్రి సహాయ నిధి అనారోగ్య బాధితులకు గొప్ప వరమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని వీరభద్రవరంలో ఆయన నివాసం వద్ద శనివారం సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. ఇటీవల అనారోగ్యంతో చికిత్స చేయించుకున్న మండలంలోని టి.నరసాపురం గ్రామానికి చెందిన కొక్కొండ దుర్గాచారికి రూ.25 వేలు, కాకాని గంగరాజుకు రూ.25 వేలు, మండలంలోని వీరభద్రవరం గ్రామానికి చెందిన సాయిల శ్రీను, యర్రగొర్ల సుబ్బారావులకు రూ.42 వేల సిఎం సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టి.నరసాపురం సొసైటీ ఛైర్ పర్సన్ జోనుబోయిన సోంబాబు, మల్లుకుంట సొసైటీ ఛైర్ పర్సన్ శీలం సాయి వినయ్, వెలగపాడు సర్పంచి నైనారపు జలపాలు, పర్సన్ మోదుగు రామారావు, నీటి సంఘం అధ్యక్షులు కొనకళ్ల మోహన్‌కుమార్, అద్దంకి జగ్గారావు, కొల్లి రమేష్, వేములయ్య, పినాక ఫాణి తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల టీచర్స్ డే

ప్రజాశక్తి - ముదినేపల్లి

సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకని ముదినేపల్లి మండల విద్యాశాఖ కార్యాలయంలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఎంపిపి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఎంపిపి సత్యనారాయణ, విద్యాశాఖాధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి-2 నరేష్‌కుమార్, ఎంపిడిఒ వై.రామకృష్ణ, పెయ్యేరు సర్పంచి అల్లు సుశీల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చింతలపూడి : సామాన్య వ్యక్తిని ఒక శక్తిగా మార్చగలిగే సామర్థ్యం ఒక్క ఉపాధ్యాయులకు మాత్రమే ఉందని చింతలపూడి ఎంఎల్ఎ సొంగా రోషన్‌కుమార్ అన్నారు. మండలంలో బాలికల పాఠశాల వద్ద ప్రిన్సిపల్ చక్రధరరావు ఏర్పాటు చేసిన ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి మండల నాయకులు, కార్యకర్తలు, మండల విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముసునూరు : ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని, ప్రతిరోజు నూతనంగా నేర్చుకుని విద్యార్థులకు నేర్పించాలని ఎంఇఒ బివిఎస్.సుబ్బారావు అన్నారు. మండలంలోని ముసునూరు భారతీయ విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూలులో శనివారం గురుపూజోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండేటి సౌరీ మాస్టారు మాట్లాడుతూ ప్రతిరోజూ విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు వస్తే చదువులో ముందంజలో ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొలకలూరి రాజు మాస్టర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ వైద్య సేవలను వినియోగించుకోండి

కొయ్యలగూడెం : బయ్యనగూడెం పిహెచ్‌సిని వైద్య సేవ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ ఐ.రాజీవ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టిఆర్ వైద్య సేవల్లో భాగంగా ఇప్పటివరకు 3,225 రకాల వ్యాధులకు ఉచిత శస్త్రచికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం రోగులకు డిశ్చార్జ్ ఇచ్చిన తర్వాత పది రోజుల పాటు ఉచిత మందులు అందిస్తామని, 30 రోజుల వరకు ఫాలో-అప్ సేవలు ఉచితంగా లభిస్తాయని వివరించారు. రోగులు డిశ్చార్జ్ అయిన తరువాత ఇంటికి చేరుకునేందుకు బస్ ఛార్జీలు కూడా అందిస్తున్నామని తెలిపారు. గుర్తింపు పొందిన అన్ని ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందేలా నిరంతర తనిఖీలు జరుగుతున్నాయని, రోగులు సంతృప్తికరమైన సేవలు పొందేలా చర్యలు తీసుకుం టున్నామని చెప్పారు. ఎన్‌టిఆర్ వైద్య సేవ కార్డు కలిగిన కుటుంబాలకు రూ.ఐదు లక్షల వరకు ఉచిత వైద్యం, చెవిటి, మూగ సమస్యలతో పుట్టినవారికి రూ.12 లక్షల వరకు, కేన్సర్ రోగులకు అపరిమిత వైద్య సదుపాయం లభిస్తుందని తెలిపారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

మండలంలో రీజినల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి పి.మహేష్, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా వివిధ ప్రాంతాల్లో ఏకకాలంలో రెండు బృందాలుగా ఏర్పడి ఎరువుల దుకాణాల్లో శనివారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని విజయ సాయి ట్రేడర్స్, లక్ష్మీ శ్రీనివాస ట్రేడర్స్‌ను తనిఖీ చేశారు. విజయ్ సాయి ట్రేడర్స్‌లో రూ.1,14,250 విలువైన 4.650 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు వ్యత్యాసం గుర్తించి వాటిని సీజ్ చేసి యజమానిపై నిత్యావసరాల చట్టం 1955 ప్రకారం కేసు నమోదు చేశారు. లక్ష్మీ శ్రీనివాస ట్రేడర్స్‌లో ఫారం 0 సక్రమంగా లేనందున రూ.3,28,195 విలువైన 17.75 టన్నుల ఎరువుల అమ్మకాలను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ ఎఒ జి.మీరయ్య, విజిలెన్స్ ఎస్ఐ సిహెచ్.రంజిత్‌కుమార్, నూజివీడు మండల వ్యవసాయాధికారి పలగాని చెన్నారావు పాల్గొన్నారు.

ఆర్‌జియుకెటిలో క్వాంటం కంప్యూటింగ్‌పై లెక్చర్ సిరీస్

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి దోహదపడే క్వాంటం కంప్యూటింగ్ ఉపన్యాసాలను విద్యార్థులకు అందించి తద్వారా వారి ఉద్యోగ అవకాశాలను మెరుగుపర్చడానికి ఆర్‌జియుకెటి సిద్ధమైంది. అమరావతి క్వాంటం వ్యాలీ కార్యక్రమంలో భాగంగా ఆర్‌జియుకెటి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి వారం ఆన్‌లైన్ ద్వారా అందించే ఈ ఉపన్యాసాల్లో ఏడో తేదీ ఉదయం తొమ్మిది గంటలకు ఎల్.వెంకటసుబ్రమణియన్ మొదటిరోజు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఆర్‌జియుకెటి పరిధిలోని నాలుగు క్యాంపస్‌ల నుంచి క్వాంటం టెక్నాలజీలో మైనర్ డిగ్రీ కోసం రిజిస్టర్ చేసుకున్న సుమారు 480 మంది విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా హాజరై ఉపన్యాసకులతో మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేసుకుంటారు.

పుస్తకాల బహూకరణ

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

గోపాలపురం ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు పంగిడిలో హై స్కూల్‌కు పుస్తకాలు బహుకరణ చేశారు. పంగిడిగూడెం హైస్కూల్లో వినూత్న పద్ధతిలో తెలుగు పాఠ్యాంశాలు బోధించిన డాక్టర్ మద్దాల పెద్దిరాజుకు పుస్తక రచయితగా, పుస్తక పాఠకునిగా మంచి పేరుంది. విద్యార్థులతో అనేక సృజనాత్మక కార్యక్రమాలు చేయించేవాడు. ఆయన ఇటీవల పంగిడిగూడెం హైస్కూల్ నుంచి గుణంపల్లి హైస్కూల్‌కు బదిలీ అయ్యారు. ఎంఎల్ఎ వెంకటరాజు విద్యార్థుల ఉన్నతికి అవసరమయ్యే సుమారు రూ.ఐదు వేల విలువైన ఇంగ్లీషు, తెలుగు వ్యక్తిత్వ వికాసం పుస్తకాలు పంగిడిగూడెం హైస్కూల్ గ్రంథాలయానికి విద్యార్థుల ఉపయోగార్థం ఇటీవల పెద్దిరాజుకు ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో అందించారు.

అందుబాటులో యూరియా

ప్రజాశక్తి నూజివీడు టౌన్

నూజివీడు మండలంలో రైతుల అవసరం నిమిత్తం ఖరీఫ్ 2025 సీజన్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, ప్రయివేట్ షాప్స్‌కు ఏప్రిల్ నుంచి సెప్టెంబరు ఆరో తేదీ వరకు 897.69 మెట్రిక్ టన్నుల యూరియా మార్క్ ఫెడ్, హోల్ సేల్ డీలర్స్ ద్వారా సరఫరా చేసినట్లు మండల వ్యవసాయశాఖాధికారి పి.చెన్నారావు తెలిపారు. శనివారం 32 మెట్రిక్ టన్నుల యూరియా పిఎసిఎస్, ప్రయివేట్ దుకాణాల్లో రైతులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

13న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - భీమడోలు

భీమడోలు న్యాయస్థానం వేదికగా ఈ నెల 13వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలని న్యాయమూర్తి కోరారు. భీమడోలు కోర్టులో శనివారం న్యాయమూర్తి లోక్ ఆదాలత్ నిర్వహణపై పోలీస్ అధికారులు, బార్ అసోసియేషన్ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమడోలు సిఐ యుజె.విల్సన్ పాల్గొన్నారు.

కిశోర వికాసంపై అవగాహన

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

మండల పరిధిలోని మర్రిబంధం గ్రామంలో ఉన్న ఎంపియుపి స్కూల్‌లో శనివారం కిశోర వికాసంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్‌వైజర్ కె.ధనలక్ష్మి మాట్లాడారు. ఆడపిల్లలను చదివించాలని, వారి అభ్యున్నతికి తోడ్పడాలన్నారు. చదువు ప్రాముఖ్యతను వివరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. మిషన్ శక్తి, పోక్సో, గుడ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కరరావు, ఎఎన్ఎం మల్లికా, అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు సిటీ : ఏలూరు ప్రాజెక్టు పరిధిలోని జెపిడిటి హైస్కూల్‌లో కిశోర వికాసం 2.0 కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మావతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు ఎదుర్కొనే సమస్యలు వాళ్ల వయసుతోపాటు శరీరంలో వచ్చే మార్పుల గురించి, తీసుకోవాల్సిన ఆహారం గురించి వివరించారు. ఎవరికైనా సందేహాలు ఉంటే 1098 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ తులసి, డిసిపి సూర్యచక్రవేణి, వన్ స్టాప్ సెంటర్ అధికారిని కృష్ణవేణి, సెక్టర్ సూపర్‌వైజర్ మంగ, అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముసునూరు : పిల్లల్లో విద్యా ప్రమాణాలు పెంచి వారిలో అవగాహన కల్పించే విధంగా కిశోర వికాసం కార్యక్రమం ఉపయోగపడుతుందని సిడిపిఒ రాజకుమారి అన్నారు. మండలంలోని కాట్రేనిపాడు గ్రామంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులను ప్రతి శనివారం గ్రూపుగా చేసి వారిలో ఒక లీడర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. గ్రూప్ లెర్నింగ్ ద్వారా వారిలో మానసిక ఒత్తిడి తగ్గించి, ఒకరికి ఒకరు పరస్పరం సహాయం చేసుకుంటూ ముందుకు వెళ్లేలా చేయాలన్నారు. పిల్లలు విద్య, ఇతర రంగాల్లో ముందుకు వెళ్లేలా ప్రోత్సహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, సంబంధిత కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ రెండవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) భీమవరం వారి కోర్టులో

O.S.No.399/2024

Between:
వాది: కోసూరి రమాదేవి
Vs
ప్రతివాది : కవురు వెంకట్
ప్రతివాది : కవురు వెంకట్, S/o.శ్రీరామమూర్తి, రామాలయం దగ్గర, చినపుల్లేరు, ఉండి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.

పై నంబరు దావాలో అనేక పర్యాయములు ప్రతివాదికి శ్రీకోర్టు వారి ద్వారా సమన్లు పంపించినప్పటికీ అందుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం **ది.17-10-2025 తేదీన ఉదయం 10.30 గం॥లకు** శ్రీకోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ ప్లీడరు ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలియపర్చుకొనవలెను. అట్లు కాని ఎడల శ్రీకోర్టు వారు మీ పరోక్షమందు తీర్మానించునని ఈ ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది.

(By Order)
శ్రీమతి మొగలోజు మోహిని
ప్రాంతం : భీమవరం — వాది తరుపు అడ్వకేట్,
తేది: 05-09-2025 — బలుసుమూడి, భీమవరం-2.

ప్రకటన

మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 214/2021

బిట్వీన్:
Bank of Baroda Narsapuram Branch, Rep its Chief Manager -వాది
అండ్
D1: Rapaka Prasada Babu
D2: Pedapudi Srinu -ప్రతివాదులు

సమన్స్ టు:
D1: Rapaka Prasada Babu S/o. Ganganna, D.No. 26-4-10, Ramayya Hall, Palakol, W.G.Dt-534 260
D2: Pedapudi Srinu, S/o. Venkanna, D.No. 26-4-4, Ramayya Hall, Palakol, W.G.Dt-534 260

మీరు వాది బ్యాంక్ ఆఫ్ బరోడా, నరసాపురం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 29-09-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం — నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 06-09-2025 — ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 237/2021

బిట్వీన్:
Bank of Baroda Narsapuram Branch, Rep its Chief Manager -వాది
అండ్
D1: Mangam Sivakumar
D2: Palaparthi Raja Rathnam -ప్రతివాదులు

సమన్స్ టు:
D1: Mangam Sivakumar, S/o. Surya Rao, D.No. 2-17, Gaggiparru, Yelamanchali Mandal, W.G.Dt.
D2: Palaparthi Raja Rathnam, S/o. Jakraiah, D.No. 3-9, Gaggiparru, Yelamanchali Mandal, W.G.Dt.

మీరు వాది బ్యాంక్ ఆఫ్ బరోడా, నరసాపురం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 23-09-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం — నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 06-09-2025 — ఫోన్: 08814-274628

మహారాజశ్రీ భీమవరం Hon'ble Principal Civil Judge (Junior Division) Cum Judicial Magistrate of Ist Class at Bhimavaram వారి కోర్టులో

E.P.No.28/2024

Between:
Vuppala Nageswara Rao ...Petitioner/DHR
Vs
Perumalla Venkata Phaneendra Kumar ...Respondent/JDR

Respondent/JDR Address :
Perumalla Venkata Phaneendra Kumar, S/o.Venkata Vijaya Raghava Rao, Hindu, Age 53 Yrs, R/o.at Balayya Tank, Ganapavaram, West Godavari District, A.P.

పై నెంబరు E.P లో శ్రీకోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినా Avoid చేసినందున JDR కు Substituted Service ద్వారా Notice Serve చేయుటకు ఉత్తర్వులు ఇచ్చిన కారణంగా ఈ ప్రకటన ద్వారా మీరు 15-9-2025 నాడు ఉదయం 10.30 గం॥లకు పైకోర్టు వారి ఎదుట హాజరుపడి మీ వాదనను మీరు స్వయంగా గానీ మీ ప్లీడరు ద్వారా గాని తెలియపర్చుకొనవలెను. లేనిఎడల మీకు పరోక్షమంగా ఉత్తర్వులను శ్రీకోర్టు వారు జారీ చేయగలరు.

పచ్చిగోళ్ళ సూర్యనారాయణ
భీమవరం — **నయనాల హనుమంతరావు**
తేది: 6-9-2025 — అడ్వకేట్స్, భీమవరం.

మహారాజశ్రీ భీమవరం Hon'ble Principal Civil Judge (Junior Division) Cum Judicial Magistrate of Ist Class at Bhimavaram వారి కోర్టులో

E.P.No.29/2024

Between:
Vuppala Naga Venkata Chandra Pulleswara Rao ...Petitioner/DHR
And
Perumalla Venkata Phaneendra Kumar ...Respondent/JDR

Respondent/JDR Address :
Perumalla Venkata Phaneendra Kumar, S/o.Venkata Vijaya Raghava Rao, Hindu, Age 53 Yrs, R/o.at Balayya Tank, Ganapavaram, West Godavari District, A.P.

పై నెంబరు E.P లో శ్రీకోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినా Avoid చేసినందున JDR కు Substituted Service ద్వారా Notice Serve చేయుటకు ఉత్తర్వులు ఇచ్చిన కారణంగా ఈ ప్రకటన ద్వారా మీరు 15-9-2025 నాడు ఉదయం 10.30 గం॥లకు పైకోర్టు వారి ఎదుట హాజరుపడి మీ వాదనను మీరు స్వయంగా గానీ మీ ప్లీడరు ద్వారా గాని తెలియపర్చుకొనవలెను. లేనిఎడల మీకు పరోక్షమంగా ఉత్తర్వులను శ్రీకోర్టు వారు జారీ చేయగలరు.

పచ్చిగోళ్ళ సూర్యనారాయణ
భీమవరం — **నయనాల హనుమంతరావు**
తేది: 6-9-2025 — అడ్వకేట్స్, భీమవరం.

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు, నరసాపురం

Creditor I.P.No. 25/2021

Between:
చాగంటి సుబ్బారావు ...పిటీషనర్
మరియు
1. యర్రంశెట్టి శ్రీనివాసరావు
2. అనిశెట్టి వరలక్ష్మి
3. అఫీషియల్ రిసీవర్ ...రెస్పాండెంట్స్

పై నెంబరు I.P. లో పిటీషనర్ షెడ్యూల్ దాఖల ఆస్తిపై పిటీషన్ వేసినారు. అందు 1వ రెస్పాండెంట్, 2వ రెస్పాండెంట్‌కు లాలూచీగా వ్రాసిన దస్తావేజు నెం: 1009/2021 Dt: 09-02-2021, SRO Nidadavolu చెల్లదని మరియు సదరు ఆస్తిపై పిటీషనరుకు రావలసిన బాకీ రాబట్టగలరని సదరు ఆస్తికి అఫీషియల్ రిసీవరు, ఏలూరు వారి అడ్మినిస్ట్రేషన్ చేయుదురు అని పై నెంబరు పిటీషన్ దాఖలు చేయడమైనది. కావున ఈ దిగువ షెడ్యూల్ దాఖల ఆస్తిపై రెస్పాండెంట్స్ మరియు ఎవరికైన ఆక్షేపణలు ఉన్నచో **ది. 10-09-2025 సం॥ తేదిన ఉదయం గం. 10-30 ని.లకు** స్వయంగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని పై కోర్టు యందు హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలుపగలరని ఇందుమూలంగా ప్రకటించడమైనది.

షెడ్యూలు

పశ్చిమగోదావరి జిల్లా, నరసాపురం మండలం, శ్రీ మొగల్తూరు S.R.O వారి తాలూకు, సీతారామపురం గ్రామ పంచాయితీ ఏరియాలోని సీతారామపురం (సౌత్) గ్రామం తాలూకు R.S.No: 270/ఎ1 లో గల య. 0-15 సెంట్లలో డోర్ నెం. 4-84, అసెస్మెంట్ నెం: 866 రు గల చ.గ. 575లు స్థలము అందలి ఆర్.సి.సి. డాబా ఇంటికి హద్దులు.
తూర్పు - సి.సి రోడ్డు
దక్షిణం - బండి దారి
పడమర - చినమిల్లి నాగేంద్ర ప్రసాద్ స్థలం
ఉత్తరం - చినమిల్లి నాగేంద్ర ప్రసాద్ స్థలం మరియు పచ్చిగోళ్ళ రవి కుమార్ గారి ఇల్లు

అమరేశ్వరరావు.కె
నర్సాపురం — అడ్వకేట్, నర్సాపురం
ది.07-09-2025 — సెల్: 90637 77879

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) NARSAPUR

L.P.No.18/2022

Between:
Gubbala Nageswara Rao ...Petitioner
Vs
Dampanaboina Mastan
JosyulaVijayalakshmi
The Official Receiver West Godavari District Eluru ...Respondents.

NOTICE

Where as the Petitioner filed the above numbered creditor IP Seeking for cancellation of the settlement deed dated 11-04-2022 bearing document no. 2241/2022 executed by the 1st respondent infavour of the 2nd respondent in respect of the schedule property on the grant of act on insolvency and to declare the 1st respondent as insolvent and to declare the settlement deed executed by the 1st respondent in favour of 2nd respondent which was registered as Document no 2241/2022 dated 11-4-2022, SRO, Narsapuram is null and void document and does not bind the petitioner. Regarding this above numbered petition the 2nd respondent intentionally avoiding the summons and as per the direction of the Honourable court Civil Judge Senior Division at Narsapuram, the petitioner files this paper publication. The 2nd respondent here in the above petition may appear before the Honourable court on 08-09-2025 at 10-30 A.M. either in person or through advocate and submit your objections if any and hence informed by the way of this notice.

R.V. SURYANARAYANA (R.V.S)
Narsapuram — Advocate & Notary
Date: 01-07-2025 — Palakol-534 260
Cell: 98490 10456